

2వ పేజీలో..

# ఈ సంవత్సరపు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 08, ఆగష్టు 2025 | 16 పేజీలు

# వరాలనిచ్చే మహాలక్ష్మి.. వరలక్ష్మి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

శ్రావణమాసం ఎంతో విశిష్టమైనది. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం ప్రత్యేక రోజులుగా పరిగణిస్తారు. మహిళలు ఎక్కువగా శ్రావణ మాసానికి ప్రాధాన్యత ఇచ్చి పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీ దేవతని ప్రత్యేకంగా పూజిస్తారు. శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. నేడు వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకునేందుకు మహిళలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మంచి జరగాలని కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వరలక్ష్మి దేవతను ప్రార్థిస్తారు. ప్రత్యేక పూజలు చేపడుతారు.

ఉత్తమ ఇల్లాలుగా పేరు గడించిన చారుమతి దేవి

- వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన పార్వతి దేవి
- వరలక్ష్మి పూజ శ్రేష్టమని పేర్కొన్న శాస్త్ర వచనం
- నిత్య సుమంగళిగా ఉండేలా పుణ్యస్త్రీలు ఆచరించే వ్రతం
- నేడు వరలక్ష్మీ వ్రతం







శ్రావణ మాసంలో శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతం జరుపుకుంటారు. వరలక్ష్మి దేవి విష్ణుమూర్తి భార్య. హిందూ మతం

2 లో..



# ఆ మిల్లులపై.. ఎందుకంత ప్రేమ

2 లో..

- మర ఆడించకుండానే మాయమైన ధాన్యం
- బోర్డులు తిప్పేస్తున్న మిల్లర్లు..
- అధికారుల ఉదాసీనతపై దాపరికం ఏమిటో..
- విజిలెన్స్ రాకతోనైనా నిజాలు వెలుగు చూసేనా
- ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్ల గండి
- అక్రమాలకు ఇప్పట్లో చెక్ పడేనా

## డిఫాల్టు అయిన మిల్లులకే తిరిగిసిఎంఆర్ అలార్ట్‌మెంట్

ప్రభాతవార్త – భువనగిరి

మర ఆడించకుండానే రూ.కోట్ల విలువచేసే ధాన్యం నిల్వలను పక్కదారి పట్టించిన అక్రమార్కులపై కొరడా జులిపించాల్సిన అధికారులు ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నారని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొంత మంది మిల్లర్లు ప్రభుత్వ మార్గదర్శకాల




2వ పేజీలో..

# చేనేత కార్మికులు ఆధునిక నైపుణ్యం వైపు అడుగులు వేయాలి

కలెక్టర్ ఎం హనుమంతరావు

భువనగిరి ,ఆగస్టు 7 ప్రభాతవార్త:

మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత డిజైన్లు రూపొందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు అన్నారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు చేనేత కార్మికుల భారీ ర్యాలీని, జిల్లా కలెక్టరు హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థలు అదనపు భాస్కరరావు, ఏడి హ్యాండ్లూమ్ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి .చేనేత కళను కాపాడుతామని

## కుక్కల మంద దాడిలో వంద గొర్రెలు మృతి

ఆలేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఆలేరు పట్టణం 10 వ, వార్డు చెందిన గొర్ల కాపరి ఎగ్గిడి సంపత్ మాధవిలకు సంబంధించిన 100 గొర్రెలు కుక్కల

2వ పేజీలో..



## వరాలనిచ్చే మహాలక్ష్మి వరలక్ష్మి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రకారం ఈ పండుగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవతను కొలుస్తారు. ఈ పూజలు ఎక్కువగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో ఎక్కువగా చేస్తారు. నేడు వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులంతా ఈ పూజలో పాల్గొంటారు. మంచి భర్త రావాలని కూడా యువతులు వరలక్ష్మి దేవతను ప్రార్థిస్తారు. దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయినటువంటి సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. నేడు ఐచ్ఛిక సెలవు ఇస్తారు. దీంతో మహిళలంతా గృహాల్లో వరలక్ష్మి దేవతను ప్రార్థిస్తారు. భక్తితో పూజించిన వారికి కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మి వరలక్ష్మి. స్కంద పురాణంలో పరమేశ్వరుడు వరలక్ష్మి వ్రతం గురించి పార్వతి దేవికి వివరించాడు. లోకంలో ఉన్న మహిళలంతా సకల ఐశ్వర్యాలను పుత్రపౌత్రాధులను పొందేందుకు ఏదైనా ఒక వ్రతాన్ని సూచించమని పార్వతి దేవి ఆదిదేవుని కోరుతుంది. ఈ నేపథ్యంలో శంకరుడు గిరిజకు వరలక్ష్మి వ్రత మహత్యాన్ని వివరించినట్లు స్కాంద పురాణంలో ఈ క్రమంలోనే శివుడు ఆమెకు చారుమతి దేవి వృత్తాంతాన్ని తెలియజేశాడు. భర్త పట్ల ఆధర అభిమానాలను అత్తమామల పట్ల గౌరవాన్ని మర్యాదలను కలిగి చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతలను నిర్వహించింది. మహాలక్ష్మి దేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా పూజించింది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించిన చారుమతి సిరిసంపదలని అందుకుం దని ఈశ్వరుడు గౌరి కి విషాదపరివాదాని పురాణ కథనం. ఈ నేపథ్యంలో పార్వతి దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి వరలక్ష్మి కృపకు పాత్రురాలైనట్లు చెబుతుంటారు. వరలక్ష్మీ వ్రతం జరుపుకునేందుకు ఒక ప్రత్యేకత ఉంది. అష్టలక్ష్ములలో వరలక్ష్మి దేవికి ఒక ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్రవచనం. శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని చెప్తారు. సర్వమంగళ సంప్రాప్తి ,సకలభీష్టాల కోసం, నిత్య సుమంగళీగా వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. క్షణ భారత దేశంలో వరలక్ష్మీ వ్రతాన్ని పలు సాంప్రదాయాల్లో ఆచరిస్తారు. కాగా వరలక్ష్మీ వ్రత నిర్వహణకు పూజా సామాగ్రిని వినియోగిస్తారు. పసుపు, కుంకుమ, తమలపాకులు, వక్కలు, అరటి పండ్లు, ఊదుబత్తీలు, హారతి కర్పూరం, కలశం, కొబ్బరికాయ, నూనె, ఆవు నెయ్యి, పంచామృతాలు, అమ్మవారికి అలంకరణ సామాగ్రి, వడపప్పు, పానకము, గంధము, తెల్లని దారము, బియ్యపు పిండి, బెల్లము, నానబెట్టిన సెనగలు తదితర సామాగ్రిని వరలక్ష్మి వ్రత సందర్భంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా ముందుగా పసుపుతో గణపతిని చేసి పూజిస్తారు. కలశం లోకి వరలక్ష్మి దేవిని ఆవాహన చేసి షో డా శోపచార పూజ, ఆధాంగపూజ చేస్తారు. ఆ తర్వాత అష్టోత్తర శతనామ పూజతో నామాలను చదివి ధూప దీప నైవేద్యాలను తాంబూలాలను సమర్పించి కర్పూర నీరాజనం మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి తోరగ్రంధి పూజ చేసి తో రబందన మంత్రం పఠిస్తూ నవమంత్రాన్ని కుడి చేతికి కట్టుకుంటారు. పిండి వంటలు పండ్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ తర్వాత వాయన దాన మంత్రం పఠిస్తూ ఒక ముత్తయిదువకు వస్త్రాలు, తాంబూలం సమర్పిస్తారు. అదేవిధంగా 9 దారపు పోగులతో 9 ముడులు వేసి మధ్య పంచ పుష్పాలను కట్టి తోరగ్రంధి పూజ చేస్తారు. చివరకు వరలక్ష్మీ వ్రత కథను కథ ప్రాధాన్యతను తెలుసుకుంటారు.నేడు వరలక్ష్మి పూజ నిర్వహణ గాను ఇళ్లను శుభ్రంగా కడిగి గుమ్మాలకు మామిడాకులను అలంకరించి ఎంతో నిష్టతో వ్రత కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మహిళలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వము ఐచ్ఛిక సెలవు ప్రకటించింది.

## ఆ మిల్లులపై ఎందుకు అంత ప్రేమ

**(మొదటి పేజీ తరువాయి..)**

మేరకు సిఎంఆర్ రూపకంగా బియ్యంను ఎగుమతి చేస్తుంటే మరికొంత మంది మిల్లర్లు మాత్రం అందిన కాడికి దోచుకోవడానికి వక్ర బుద్ధిని ప్రదర్శిస్తున్న సంఘటనలు లేకపోలేదు. యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల మండలం అనంతారం గ్రామంలోని ఎల్ఎన్.రెడ్డి బిన్నీ రైస్ మిల్లుకు 2022-23 ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి 1975 మెట్రిక్ టన్నుల ధాన్యంను ఎగుమతి చేసింది. ప్రభుత్వంకు సిఎంఆర్ ఇవ్వకుండానే 1715 మెట్రిక్ టన్నుల ధాన్యంను మర ఆడించకుండానే మాయం చేసిన సంఘటన ఆలస్యంగా తెలుసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో రంగంలోకి దిగారు. సిఎంఆర్ ఇవ్వకుండా సుమారుగా రూ.4.18 కోట్ల విలువచేసే ధాన్యంను దారి మల్లించిన మిల్లు యజమానిపై కేసు నమోదు చేశారు. దారి మల్లిన ధాన్యంకు ఏడాది గడిచిపోతున్నా నయా పైసా రికవరీ చేయని తీరు పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ సంఘటన మరువకముందే ఇదే జిల్లాలోని భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఎల్.ఎన్.ఆగ్రో రైస్ మిల్లులో సుమారు రూ.10 కోట్ల విలువచేసే ధాన్యంను మాయం చేసిన సంఘటన సివిల్ సప్లై శాఖను కుదిపేసినట్లు అయ్యింది. రూ.కోట్ల విలువచేసే ధాన్యంను దొడ్డి దారిన అమ్మేసుకుని కొంత మంది మిల్లర్లు దర్జాగా తిరుగుతున్నా చర్యలు తీసుకునే నాధుడే కరువయ్యాడు. గత మూడు సీజన్లల్లో దిగుమతి చేసుకున్న ధాన్యంకు కొంత మంది మిల్లర్లు సిఎంఆర్ ఇవ్వకుండా దాట వేస్తున్న మిల్లర్లకే తిరిగి ధాన్యం దిగుమతి చేసుకునేలా అలాట్‌మెంట్ చేస్తున్న వైనంపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. రూ.కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా మిల్లర్ల అక్రమ బాగోతాలపై ఉక్కుపాదం మోపకపోతుండటంతో తిరిగి ఇటువంటి సంఘటనలే జిల్లాలో పునరావృతం అవుతున్నాయి. ఇటీవల జిల్లా పరిధిలోని వలిగొండ మండలం సంగెం గ్రామంలో బోగస్ రైతులను సృష్టించి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకాలు వేయకపోయినా వేసినట్లు ట్రక్ షీట్లు తయారు చేసిన అక్రమార్కుల బాగోతాన్ని ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయంపై లోతైన విచారణ విజిలెన్స్ బృందం సారథ్యంలో కొనసాగుతుండటంతో అక్రమార్కుల గుండెల్లో భయాందోళన మొదలయ్యాయి. నిష్పక్షపాతంగా విచారణ జరిగితే దొడ్డి దారిన మల్లించిన ధాన్యంకు డబ్బులు చెల్లించడంతో పాటు జైలు ఊసలు లెక్కించక తప్పదని భావించిన కొంత మంది అక్రమార్కులు రాజకీయ నేతల ద్వారా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**పెండింగ్ సిఎంఆర్ ఇప్పట్లో ప్రభుత్వానికి చేరేనా..**

గత మూడు సీజన్లకు సంబంధించిన పెండింగ్ సిఎంఆర్ విజిలెన్స్ అధికారుల విచారణతోనైనా ప్రభుత్వానికి చేరేనా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. జిల్లా పరిధిలోని కొంత మంది మిల్లర్లు వంద శాతం సిఎంఆర్ ఇచ్చి ప్రభుత్వ నిర్దేశాన్నికి ముందుకు వెల్లుతుంటే మరికొంత మంది మిల్లర్లు మాత్రం వందల కొద్ది ఎసికెలు ప్రభుత్వానికి సిఎంఆర్ చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. 2022-23 రబీ సీజన్‌లో 4,10,911 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లర్లకు దిగుమతి చేసింది. ఇందులో 1,86,181 మెట్రిక్ టన్నుల ధాన్యంకు గత ఏడాది జనవరం మాసంలో ప్రభుత్వం టెండర్ వేసింది. టెండర్ వేసిన ధాన్యంను సైతం కొంత మంది మిల్లర్లు మాయం చేశారు.

అక్రమార్కుల గుట్టు అధికారులకు తెలిసినా పూర్తి స్థాయిలో పెండింగ్ ధాన్యంను ప్రభుత్వానికి ఎగుమతి చేయించలేకపోయారు. వేలం వేసిన ధాన్యంలో 32,314 మెట్రిక్ టన్నుల దాన్యం కొన్ని మిల్లుల వద్ద మాయమైనట్లు అధికారుల వద్ద గణాంకాలు ఉన్నాయి. అదే 2022-23 ఖరీఫ్ సీజన్‌లో 2,22,444 మెట్రిక్ టన్నుల దాన్యంను రైతుల నుంచి ఖరీదు చేస్తే అందుకు సంబంధించిన 48135 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. 1660 ఎసికెల బియ్యం పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. 2024-25 రబీ సీజన్‌లో 3,76,363 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లులకు ఎగుమతి చేస్తే అందులో 1,92,611 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సిఎంఆర్ చెల్లింపులు జరగాల్సి ఉంది.

**విజిలెన్స్ బృందాల తనిఖీలతో వెలుగులోకి రానున్న మరిన్ని అక్రమాలు..**

ట్రక్ షీట్లల్లో పేర్కొన్న రైతుల వివరాలు, నగదు చెల్లింపు వివరాలు పొంతన లేకుండా ఉండటంతో విజిలెన్స్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. మిల్లుల వారీగా ట్రక్ షీట్లను తీసుకుని ఆరోపణలు వచ్చిన రైస్ మిల్లులపై విచారణ జరిపేందుకు విజిలెన్స్ బృందం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిసింది. దీంతో అక్రమార్కుల్లో తీవ్ర గందరగోళానికి గురౌతున్నారు.

## కుక్కల మంద దాడిలో 100 గొర్రెలు మృతి

మంద దాడితో మృతి చెందాయి. గురువారం ఎగ్గిడి సంపత్ మాధవిలు వివరాలు చెప్పారు. బుధవారం రాత్రి సమయంలో తాము పెంచుతున్న గొర్ల దొడ్డిపై కుక్కల మంద ఆకస్మికంగా దాడి చేయడంతో సుమారు 100 గొర్రెలు మృతిచెందినట్లు ఆవేదన చెందారు. రోజు లాగే బుధవారం గొర్ల దొడ్డిలోకి పంపి ఇంటి కి వెళ్ళామని, గురువారం ఉదయం 6 గంటలకు వెళ్లి చూసేసరికి దొడ్లో 10 కుక్కలు గొర్రెల మంద పై దాడి చేయగా 100 జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయని, గొర్ల కాపరి సంపత్ తెలిపారు. గతంలో కూడా 50 గొర్లు కుక్కల దాడిలో మృతి చెందాయని, కన్నీరు మున్నీరయ్యారు. సుమారు 8 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకొని తక్షణ సహాయం అందజేయాలని కోరారు.ఈ సందర్భంగా గొర్ల కాపరి సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు మాట్లాడుతూ. గొర్ల కాపరి వృత్తిదారులను ప్రభుత్వం గొర్ల షెడ్లను నిర్మాణం చేసి, గొర్ల కాపరి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ పూర్ణచందర్, మండల పశు వైద్యాధికారి చైతన్య సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించారు.

## చేనేత కార్మికులు ఆధునిక నైపుణ్యం వైపు అడుగులు వేయాలి

ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , చేనేత కార్మికులు ఇందిరియాలను కూడగట్టుకొని వస్త్రాలను తయారు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇక్కత్ వస్త్రాలకు కళకు ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిందన్నా రు. ఫ్యాషన్ కు తగ్గట్టుగా వస్త్రాలు తయారు చేస్తే మార్కెటింగ్ బాగా పెరుగుతుందన్నారు. ప్రపంచ సుందరీమణులు పోచంపల్లి సందర్శించినప్పుడు, వారు మన వస్త్రాన్ని ధరించడం వల్ల మార్కెట్ పెరిగిందని తెలిపారు. నేతన్న భీమాకు చనిపోయిన నెలరోజుల్లోనే 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మీ యొక్క పిల్లలు హ్యాండ్లూమ్స్ టెక్నాలజీలో చదివించాలనే ఉద్దేశం ఉంటే ఆ రంగంలోని చదివించాలన్నారు. నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కస్తుందని అన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్స హించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1905 లో స్వదేశీ ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. 2015 ఆగస్టు 7 నుండి జాతీయ చేనేత దినోత్సవంజరుపుకుంటున్నామన్నారు. చేనేత వస్త్రాలకు భువనగిరి జిల్లా ప్రసిద్ధిగాంచిదని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు పెట్టింది పేరు అన్నారు. జిల్లా నుండి 50 శాతం రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నేషనల్ అవార్డు వచ్చిన వారిని సన్మానం చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత భీమా కింద 6 కోట్ల 75 లక్షలు లబ్ధిదారులకు మంజూరి చేయడం జరిగింద న్నారు.మరమగ్గాల నేతన్న పొదుపు పథకం కింద 2, 76,86,400, బెనిఫిషరీ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. హ్యాండ్లూమ్ నేతన్న పొదుపు పథకం కింద 2.కోట్ల 17 లక్షల బెనిఫిషరీ ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానంచేసి మెమొంటో ల ను అందజేశారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెమొంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో , జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీనివాస్, చేనేత సహకార సంఘ ప్రెసిడెంట్ జల్ది రాములు, కార్మిక సంఘ నాయకులులక్ష్మీ ్మ నరసయ్య, చేనేత సహకార సంఘ అధ్యక్షులు సుధాకర్, చేనేత సహకార సంఘం ప్రెసిడెంట్ సుధాకర్ సుదర్శన్, డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ సంవత్సరపు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### అన్ని ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఆగస్టు 07**

ఈ సంవత్సరపు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం వేడుకలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ఆగస్టు 15న ఉదయం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు మొదలవుతాయని, ఎప్పటిలాగే ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ, వందన స్వీకరణ, సందేశం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, స్టాల్స్ తదితరాలు ఉంటాయని తెలిపారు .స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలు,స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించే విధంగా పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీకై ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజలకు, విద్యార్థులకు అవసరమైన తాగునీరు ,టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు నిర్వహించాలని ఆదేశించారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## 250 కేజీల గంజాయి పట్టివేత

చిట్యాల, ఆగస్టు 7, ప్రభాతవార్త





అరవై ఐదవ నెంబర్ జాతీయ రహదారిపై చిట్యాల వద్ద గురువారం తెల్లవారుజామున పోలీసులు పెద్దఎత్తున గంజాయిని పట్టుకున్నారు. ఢిల్లీకి అక్రమంగా 250 కేజీల గంజాయిని తరలిస్తున్న కారు ఎస్ఐ మామిడి రవికుమార్ ఆధ్వర్యంలోని పెట్రోలింగ్ బృందానికి చిక్కింది. కారులో ఉన్న ముగ్గురిలో ఒకరైన నూర్ మొహమ్మద్ అలియాస్ రాజు (నార్త్ ఈస్ట్ ఢిల్లీ)ను అరెస్ట్ చేశారు. ఈ గంజాయి ఏపీ లోని అనకాపల్లి నుంచి ఢిల్లీకి తరలించేందుకు మొనిష్ అలియాస్ రాహుల్ మిశ్రా అనే వ్యక్తి పలువురు యువకులతో రవాణా చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ముందుగా ఓ కారు ఎస్కార్ట్‌గా, తరువాత మరో కారు గంజాయితో ప్రయాణించగా, వారిని అదుపులోకి తీసుకునే క్రమంలో మరొక కారు కట్టంగూర్ వరకు ప్రయాణించి కారును అక్కడే వదిలి నిందితులు పారిపోయారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం యూస్నీకి చెందిన బబ్లూ, మంగల్, ఢిల్లీకి చెందిన జమీర్, భాను, కనషియా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 65 లక్షల రూపాయలు ఉంటుందని నల్గొండ డి.ఎస్.పి కె .శివరాం రెడ్డి పేర్కొన్నారు. ఇదే సమయంలో రెండు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన మిగిలిన ఐదుగురు నిందితులను సైతం త్వరలో పట్టుకుంటామని డిఎస్పి తెలిపారు. ఈ కేసులో చురుకైన విధంగా వ్యవహరించిన ఎస్ఐ రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, కానిస్టేబుల్ వెంకన్నలను రివార్డుకు సిఫార్సు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నార్కెట్‌పల్లి సీఐ నాగరాజు , ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఆలయంలో చోరీ

### అమ్మవారి నగలు,నగదు దోపిడి



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7** ఆలయంలో జరిగిన చోరీ గ్రామంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి సమయంలో మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలోని శ్రీ పార్వతీ శంబులింగేశ్వర స్వామి గుడి నందు గుర్తు తెలియని దొంగలు గుడిలోకి వెళ్లి అమ్మ వారి మీద ఉన్న బంగారం పుస్తెలు 03 జతలు, బంగారు నల్ల పూసల గొలుసు, వెండి పళ్ళెం, వెండి శ్రీ చక్రం మరియు హుండీలోని కొంత నగదు ను గుర్తు తెలియని దొంగలు దొంగలించుకు పోయారు. క్షేత్రాలు మొత్తం మూడు తులాల బంగారం అరకిలో వెండి చోరీకి గురైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయ చైర్మన్ పోరెడ్డి నరసింహరెడ్డి ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి ఎస్సై గ డి.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## కారు ఢీకొని మహిళా మృతి

మద్దిరాల/ఆగస్టు7:ప్రభాత వార్త:

కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పోలుమల్ల స్టేజి సమీపంలో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు సోమనరసమ్మ భర్త వీరమల్లు వయసు 70 సంవత్సరాలు తన తల్లిగారు గ్రామమైన పోలుమల్ల గ్రామానికి తన తల్లిని చూడడానికి వస్తున్న క్రమంలో కుమ్మరి కుంట్ల గ్రామం దంతాలపల్లి మండలం నికి చెందిన కీతం రాజు తండ్రి వెంకన్న అతను తన యొక్క కారు నెంబర్ టి ఎస్ 08 జి క్యు 2064 నంబర్ గల కారు అతివేగంగా నడుపుతూ మహిళను ఢీకొట్టగా స్పాట్ లోనే మృతి చెందింది. ఆమె మనుమడు అయినా వల్లపు మహేష్ ఇచ్చిన వరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వీరన్న తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ,ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మేజర్ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి శివారులో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన షేక్ అమీర్ అలీ (44) దేవరకొండ ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుండగా, గురువారం స్నేహితుడు నాగులు మీరాతో కలిసి యాద్గారి పల్లి శివారులోని కాల్వపల్లి మేజర్ కాల్వ వద్దకు సరదాగా వెళ్లారని, ప్రమాదవశాత్తు అమీర్ అలీ కాలుజారి కాలువలో పడిపోయాడని.ఈత రాక పోవడంతో నీటిలో మునిగి చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య ఆసియా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇంటర్ చదువుతున్న కుమారుడు, బీటెక్ చదువుతున్న కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య.

### అల్లుడే చంపాడని విలపిస్తున్న తల్లిదండ్రులు



**కోదాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని చెరువు బజార్లో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చెరువు బజార్లో నివసిస్తున్న ఉప్పుతల లక్ష్మి (40) అనే మహిళ తన ఇంట్లోఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని ఆమె భర్త శ్రీను కొట్టి చంపాడని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.సీఐ శివశంకర్ నేతృత్వంలో దర్యాప్తు జరుపుతున్నారు.నా బిడ్డ చంపారంటూ తల్లిదండ్రులు ఆరోపణ...?నా బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని ఇది ముమ్మాటికీ హత్యనని మృతురాలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతురాలు భర్త కుటుంబ సభ్యులపై గొడవకు దిగారు. తన బిడ్డను భర్త శ్రీను గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. తన అల్లుడు మరోక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, ఆమెనే పెళ్లి చేసుకుంటానని ప్రతిరోజు నా కూతురును శారీరకంగా మానసికంగా హింసకు గురి చేస్తూ గొడవపడేవాడని కన్నీటి పర్యంతమయ్యారు. నెల రోజుల క్రితం కూడా నా బిడ్డను కొట్టి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పెరికసింగారం తమ ఇంటికి పంపించాడని గుర్తు చేశారు. అల్లుడిని మందలించిన అనంతరం తిరిగి మళ్లీ నా బిడ్డను భర్త వెంట పంపామని తెలిపారు. ఇక ప్రశాంతంగా ఉంటున్నారులే అనుకుంటే ఇప్పుడు నా బిడ్డను కొట్టి చంపాడని కన్నీరు మున్నీరయ్యారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి.

రాజాపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని బొందుగుల గ్రామంలో చోటు చేసుకున్నది. రాజాపేట ఎస్ ఐ ఎస్.అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా ఏటూరి నాగారం మండలం శంకరాజ పల్లి గ్రామానికి చెందిన ఆత్కూరి మల్లేశ్వరి భర్త రాములు కు ఇద్దరు కుమార్తెలు కలరు. ఆమె పెద్ద కుమార్తె అయిన మానస (25) 7 సంవత్సరాల క్రితం ఆమె గ్రామానికి చెందిన మంతెన సుమన్ ను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కుమారులు కాగా, వారిలో ఒకరు చనిపోగా ప్రస్తుతం ఇద్దరు కుమారులు ఉన్నారు.. మానస గత ఒక సంవత్సరం నుండి రాజాపేట మండలంలోని బొందుగుల గ్రామంలో ఒక మామిడి తోటలో తన పిల్లలతో కూలి పని చేస్తూ జీవిస్తున్నది. 5వ తేదీన ఉదయం సుమారు 6 గంటల సమయంలో మానస మానసిక ఆందోళనతో తను చేస్తున్న మామిడి తోటలో తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో వెళ్ళి పడిపోగా, చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎం జి ఎం హాస్పిటల్ లో చేర్పించగ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు . తన కూతురు మృతికి నాగరాజు అనే వ్యక్తి కారణం అని అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలి తల్లి పిర్యాదు చేయగా రాజాపేట ఎస్ ఐ ఎస్.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## కుక్కల మంద దాడిలో 100 గొర్రెలు లు మృతి....

ఆలేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త





ఆలేరు పట్టణం 10 వ, వార్డు చెందిన గొర్ల కాపరి ఎగ్గిడి సంపత్ మాధవిలకు సంబంధించిన 100 గొర్రెలు కుక్కల మంద దాడితో మృతి చెందాయి. గురువారం ఎగ్గిడి సంపత్ మాధవిలు వివరాలు చెప్పారు. బుధవారం రాత్రి సమయంలో తాము పెంచుతున్న గొర్ల దొడ్డిపై కుక్కల మంద ఆకస్మికంగా దాడి చేయడంతో సుమారు 100 గొర్రెలు మృతిచెందినట్లు ఆవేదన చెందారు. రోజు లాగే బుధవారం గొర్ల దొడ్డిలోకి పంపి ఇంటి కి వెళ్ళామని, గురువారం ఉదయం 6 గంటలకు వెళ్లి చూసేసరికి దొడ్లో 10 కుక్కలు గొర్రెల మంద పై దాడి చేయగా 100 జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయని, గొర్ల కాపరి సంపత్ తెలిపారు. గతంలో కూడా 50 గోర్లు కుక్కల దాడిలో మృతి చెందాయని, కన్నీరు మున్ని రయ్యారు. సుమారు 8 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకొని తక్షణ సహాయం అందజేయాలని కోరారు,ఈ సందర్భంగా గొర్ల కాపరి సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు మాట్లాడుతూ. గొర్ల కాపరి వృత్తిదారులను ప్రభుత్వం గొర్ల షెడ్లను నిర్మాణం చేసి, గొర్ల కాపరి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ పూర్ణచందర్, మండల పశు వైద్యాధికారి చైతన్య సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించారు.

## రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**నిడమనూరు ప్రభాత వార్త ఆగష్టు 7** రైతులకు చుట్టాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రైతు సంక్షేమ సభ్యులు భూమి సునీల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో సాగు న్యాయ యాత్ర లో భాగంగా నిడమనూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతులకు చట్టాలను చుట్టాలుగా చేయడం లీప్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చట్టాలను చుట్టాలుగా చేయడమనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగు తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షణం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి రైతులకు అమలు చేస్తుందని తెలిపారు. రైతులతో ఈ ఆరు కీలక నిమిషాలపై చర్చించారు. 1 భూ సమస్యలు2 విత్తనము3సాగు నీటి సమస్యలు4 పంట రుణాలు 5 పంట బీమా 6 మార్కెట్ సంబంధిత సమస్యలు వాటిపై ఉన్న చట్టపరమైన సమస్యల గురించి స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి రైతు సంక్షేమ చైర్మన్ హరి వెంకట ప్రసాద్, మాజీ భూదాన్ బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంకత్ సత్యం తహసిల్దార్ కృష్ణయ్య , ఏ డి ఏ సరిత అధికారి ముని కృష్ణయ్య అభిలాష్, జీవన్, మల్లేష్, ప్రవీణ్, సందీప్, ఏ ఈ ఓ విజయచంద్ర, క్రాంతి, మహేష్, అనిల్ నాయక్, రైతులు ముంగి శివ మారయ్య, యాదగిరి రెడ్డి, శ్రీను, రవి, కోటేశ్వరరావు, ఇసాక్ పాల్గొన్నారు.

## సాగు న్యాయ యాత్ర లో భాగంగా తహసిల్దార్ కార్యాలయం సందర్శన

**నిడమనూరు ప్రభాత వార్తఆగష్టు 7** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం గురువారం సాగు న్యాయ యాత్ర లో భాగంగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యా లయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు చట్టాలను చుట్టాలుగా చేయడమనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి మెమో పోయినది

పగిళ్ళ లక్ష్మి ... తండ్రి ముత్తయ్య గ్రామం చీకటి మామిడి, మండలం మునుగోడు, జిల్లా నల్గొండ గారికి చెందిన ఒరిజినల్ పదవ తరగతి మెమో కళ్యాణ లక్ష్మి ... దరఖాస్తు చేయుట కోసం చండూరు మండలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఎక్కడుంది ఫోన్ నెంబర్ 6304 301712 కు సంప్రదించగలరని మనవి.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

..కోదాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త:



సైబర్ మోసాగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ శివశంకర్ అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని 18 వార్డులో కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రోజు వారి దినచర్యను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని కోరారు. లేని పక్షంలో యువత చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు బానిసలై వారి ఉజ్వల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని తల్లిదండ్రులను అప్రమత్తంగా ఉండాలని కోరారు. పట్టణంలో కొత్త వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని కోరారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా టెక్నాలజీని వాడుకొని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, ఓటీపీలు బ్యాంకు అకౌంట్ నెంబర్లు, పాస్వర్డు పట్ల జాగ్రత్త వహించాలని, గుర్తు తెలియని వ్యక్తులతో ఫోన్ సంభాషణలు చేయరాదని తెలిపారు. మీ వాట్సాప్ గ్రూపులో వచ్చే లింకులను ఓపెన్ చేసినట్లయితే మీరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడినట్లే అని, అవసరం లేని లింకులను అనవసరంగా ఓపెన్ చేయద్దని తెలిపారు. సైబర్ నేరగాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పట్టణంలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేర నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హనుమాన్ నాయక్, వార్డ్ మాజీ కౌన్సిలర్ కర్రీ శివా సుబ్బారావు, ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ ను జయప్రదం చేయండి

మునగాల ఆగస్టు 7 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక సంఘం( సిఐటియు అనుబన్ధ) 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చులకూర స్వరాజ్యం భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబన్ధ) 5వ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రి,లు సెంట్రింగ్,రాడ్ బెండింగ్,పెయింటింగ్,ఎలక్ట్రిషన్,మార్బుల్స్ ,టైల్స్ ,మట్టి పని వారు,ఇటుక బట్టి కార్మికులు తదితర 54 రకాల వృత్తుల కార్మికులు పనిచేస్తున్నారు. సంక్షేమ బోర్డు వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో వారికి వర్తింప చేయాలన్నారు. కార్మికులు వారి హక్కుల కొరకు పోరాడి సాధించుకున్న చట్టాలను, నేడు కేన్ద్రం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ వలన కార్మిక వర్గానికి ఏ విధంగా నష్టం జరుగుతున్నదో తెలియజేస్తూ కార్మికులను ఐక్యపరుస్తూ. ఆగస్ట్ 18న జరుగుతున్న మునగాల మండల 5వ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులను కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు, షేక్ జాన్ పాషా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చట్టాలపై అవగాహన అవసరం

కోదాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయ , రైతు కమిషన్ సభ్యుడు, భూ చట్టాల నిపుణుడు భూమి సునీల్ మండల పరిధిలోని అల్వాలపురం రైతు వేదికలో, పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం సాగు న్యాయ యాత్ర సమావేశాన్ని రైతులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళారీ వ్యవస్థ పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన సాగు న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. రైతులుఎదుర్కొంటున్న భూ సమస్యలు, నాణ్యతలేని విత్తనాలు, ఎరువుల మోసాలు, మార్కెట్లో అన్యాయం, పంటల బీమా వంటి కీలక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో పలు దేశాల్లో భూ చట్టాలను సమర్థంగా వినియోగిస్తూ రైతులు లబ్ధి పొందుతున్నారని, అలాంటి అవగాహన మన రైతులకూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో 200కుపైగా భూ చట్టాలు ఉన్నాయనీ,అవన్నీరైతులకుఉపయోగపడేలాఅవగాహన కల్పించడమే ఈ యాత్ర లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు ప్రతి ఒక్కరు తలా పదిమందికి ఈ విషయాలను తెలియజేయాలని పిలుపుని చ్చారు. ఇది దేశంలోనే తొలిసారిగా సాగు చట్టాలపై రైతులలో లోతైన అవగాహన కల్పించేందుకు చేపట్టిన అధ్యయన యాత్రగా గుర్తించారు. అంతేకాకుండా, వినూత్న పంటల వైపు దృష్టి సారించాలని, అధికంగా ఎరువుల వాడకం వల్ల ప్రజలు అనారోగ్యానికి లోనవుతున్నారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్య నారాయణ, తహసిల్దార్ వాజీద్, ఏవో రజిని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,

## గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ చర్యలు



నడిగూడెం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టారు. మురుగు కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నారు. వీధులను శుభ్రం చేయిస్తున్నారు. తెల్లబెల్లి, నడిగూడెం, సిరిపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపి పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు చేపట్టారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూస్తున్నారు. దోమలు పుట్టకుండా జాగ్రత్తలు చేపట్టారు. తెల్లబెల్లిలో పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, ఏఎన్ఎం మంగ, ఆశ కార్యకర్త శైలజ, గ్రామపంచాయతీ సిబ్బంది చేకూరి నాగరాజు పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం.

కోదాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త:



జాతీయ చేనేత దినోత్సవన్ని పురస్కరించుకొని పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ప్రధాన రహదారిపై గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సేవా సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వ్యాపార పరంగా చేనేత కార్మికులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ పడలేకపోతున్నారని, ప్రభుత్వాలు చేనేత కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి గొర్రె రాజేష్, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు పట్టణ సెక్రటరీ పిండిప్రోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆనందం వెంకటరావు, చెరుపల్లి మట్టయ్య, బుద్ధారపు శేషగిరి, కల్వకుంట్ల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదలపై అప్రమత్తత తప్పనిసరి



కోదాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త:

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఆయిల్ సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామ శివారులోని అంజన్ ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం అగ్నిప్రమాద నియంత్రణకు డెమో ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ టయప్ కంపెనీ బ్రాండ్స్ డాడీ రూపొందించిన ఆటో ఫెయిర్ ఎస్టింగ్ మిషన్ ప్రతి గృహంలో అమర్చుకోవాలని సూచించారు. విద్యుత్, గ్యాస్, ఇతర అగ్ని ప్రమాదాలను ఈ యంత్రం నియంత్రిస్తుందని పేర్కొన్నారు. యంత్రం యొక్క ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం డెమోలో పాల్గొని విజయవంతంగా ప్రయోగం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సేల్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, కంపెనీ ప్రతినిధులు శైలేష్, దీపిక, అంజన్ గౌడ్, రాజశేఖర్, శ్యామ్ తదితరాలు పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఎంహెచ్వో తనిఖీ

మునగాల ఆగస్టు 7 ప్రభాతవార్త

డిప్యూటీ డిఎంహెచ్వో జయహో మనోహరి స్థానిక ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని తెలిపారు. పరిధికి మించి వైద్యం చేసి ఇబ్బందులు పాలు కావద్దన్నారు. ఇటీవల కాలంలో వైద్యం వికటించి మృతి చెందిన విషయమై వారిని అడిగి తెలుసుకున్నారు. క్వాలిఫైడ్ డాక్టర్ల ప్రకారం ఇంజక్షన్లను వెయ్యాల తప్ప స్వతహాగా వైద్యం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## పశువుల కొట్టాల నిర్మాణం

నడిగూడెం, ఆగస్టు 7, ప్రభాత వార్త:



పాడి రైతులకు చేయూత నిచ్చేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పశువుల కొట్టాల నిర్మాణం చేపట్టారు. మండలంలో 52 పశువుల కొట్టాల నిర్మాణము జరిగేలా పనులు ప్రారంభించారు. ఇప్పటికీ 40 పశువుల కొట్టాలకు బిల్లులు మంజూరు అయ్యాయి. మరో 12 కొట్టాలకు బిల్లులు మంజూరు కావలసి ఉంది. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో రైతులను చైతన్యపరిచి పశువుల కొట్టాలు నిర్మించుకునేలా చేశారు. ఈ ఏడాది మార్చి 31 వరకు పశువుల కొట్టాలు నిర్మించుకున్న రైతులకు బిల్లులు చెల్లించారు. ఆ తర్వాత నిర్మించుకున్న వారికి త్వరలోనే బిల్లులు వస్తాయని ఉపాధి సిబ్బంది పేర్కొన్నారు. ఈ పశువుల కొట్టాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారము ఒక్కొక్క పశువుల కొట్టము నిర్మించుకున్నందుకు 60 వేల రూపాయల నుండి 80 వేల రూపాయల వరకు చెల్లిస్తున్నారు. మెజర్మెంట్స్ ప్రకారం బిల్లులు చెల్లించడం జరుగుతుంది. మార్చి 31 తర్వాత పశువుల కొట్టాలు నిర్మించుకున్న వారికి బిల్లులు మంజూరు కాకపోవడంతో ఎదురుచూస్తున్నారు. అప్పులు తెచ్చి పశువుల కొట్టాలు నిర్మించుకున్నామని పలువు రైతులు పేర్కొంటున్నారు. పశువులు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా ఈ పశువుల కొట్టాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రైతులు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు ముందుకు వచ్చి పశువుల కొట్టాల నిర్మాణము చేస్తున్నారు.

## విద్యార్థులకు ఎస్ జిఎఫ్ క్రీడలు

నడిగూడెం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ప్రతి సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) పేరుతో క్రీడా పోటీలు పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నే ఈ సంవత్సరం కూడా త్వరలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచేందుకు గాను క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ క్రీడలు నిర్వహిస్తున్నారు. మరో వారం రోజుల్లో క్రీడలు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. ఈ పోటీలను మూడంచల పద్ధతిలో నిర్వహిస్తారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో పాఠశాల విద్యార్థులకు అండర్ 19 విభాగాల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పోటీలు జరుగుతాయి. మండల జోనల్ జిల్లా స్థాయిలో విడతల వారీగా పోటీలు నిర్వహిస్తారు. హుజూర్నగర్ కోదాడ సూర్యాపేట తుంగతుర్తి జోన్లుగా విభజించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చు. కబడ్డీ, కోకో, వాలీబాల్, తైక్వాండో, కరాటే, బాస్కెట్బాల్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, బేస్ బాల్, బాల్ బ్యాట్మెంటన్, షటిల్, టేబుల్ టెన్నిస్, చదరంగం, అట్లాటిక్స్ పోటీలను నిర్వహిస్తారు.

## ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జనం

నడిగూడెం, ఆగస్టు7, ప్రభాతవార్త:

గత వారం రోజులుగా తీవ్ర ఎండలకు తోడు ఉక్కపోత ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు ఎండలు మరోవైపు ఉక్క పోత ప్రజలను అతలాకుతలం చేస్తుంది. తిరిగి ఏసీలు, కూలర్లు ఉపయోగించక తప్పడం లేదు. వర్షాలకు పక్కన పడేసిన కూలర్లు, ఏసీలను ఉపయోగిస్తున్నారు. రేకుల గృహాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. రహదారులపై పది నిమిషాలు ఉక్కపోతకు నిలబడలేకపోతున్నారు. వారం రోజుల క్రితం వరుసగా నాలుగైదు రోజుల పాటు వర్షాలు కురవడంతో వాతావరణము ఒక్కసారిగా చల్లబడింది. ఆ తర్వాత ఎండల తీవ్రత పెరగడము ఉక్క పోత ప్రారంభం కావడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శరీరమంతా చెమటలు పట్టి ఒకచోట నిలబడలేని పరిస్థితి. విద్యుత్ వినియోగం పెరిగింది. భారీ వర్షాలు కురిసి ఆ తర్వాత ఒక్కసారిగా ఎండలు పెరగడం తో వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయి. శీతల పానీయాలకు గిరాకి పెరిగింది. తిరిగి వర్షాలు కురిస్తేనే వాతావరణం చల్లబడి ఉక్క పోత నుండి ఎండ తీవ్రతనుండి జనం బయటపడే అవకాశం ఉంది.

# ప్రతి రైతు భూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**భూ భారతి చట్టం కమిటీ సభ్యుడు సునీల్**

*నేరేడుచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త :*



ప్రతి రైతు భూచట్టాలపైఅవగాహన కలిగి ఉండాలని భూ భారతి పోర్టల్ తయారీ కమిటీ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. రైతులకు చట్టాలను చుట్టాలు చేయ్యడమే లక్ష్యంగా చేపట్టిన సాగు న్యాయ యాత్రలో భాగంగా గురువారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సాగు రంగంలో చట్టాల పాత్ర పెరుగుతూ వస్తుందని, ఆ చట్టాలను వినియోగించకొగలిగితే వ్యవసాయం సాఫీగా సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకవచ్చిన భూ భారతి చట్టతో పాటు త్వరలో విత్తన చట్టం కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకవస్తుందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం 174 చట్టాలు ఉన్నాయని, కాని చాలా మంది రైతులకు వాటిపైన అవగాహన లేక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని. ప్రతి రైతులు చట్టాలపైన అవగాహోన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టం వచ్చిన తరువాత పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పని సరిగా రసీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు 2018 చట్టం క్రింద వినియోగదారుల ఫోరమ్లో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. తెలంగాణ పత్తి విత్తనాల చట్టం 2007 క్రింద రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించవచ్చని, రిజిస్టర్ అయిన కొత్త వంగడాలలో నాణ్యత లోపిస్తే కొత్త వంగడాల రక్షణ, రైతు హక్కుల చట్టం 2001 ప్రకారం కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించవచ్చని, విత్తనాల చట్టం 1866 ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని కోరవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల భీమా కోసం పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. పంట నష్టం జరిగితే పంటలు భీమా కాపాడుతుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం త్వరలో భూదార్ కార్డులను అందించడంతో పాటు ప్రతి సర్వే నెంబర్ ప్రకారం భూమి యొక్క కొలతలతో మ్యాప్ పాస్బుక్ వెనక పేజీలో ప్రింట్ వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యలు ఉంటే కోర్టుకు వెళ్లకుండా సమస్యలను అధికారుల వద్దనే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ నిపుణులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పురుగుల మందు వాడకం పెరిగిపోవడతో భూమి మొత్తం కలుషితం అయిందన్నారు. ప్రతి ఒక్కరు సేంద్రియ పద్ధతిలో సాగు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ సైదులు, ఏడీఏ రవి, ఏఓ జావిద్, ఆదర్శ రైతు రాష్ట్ర అధ్యక్షుడు లింగయ్య, కమిటీ సభ్యులు రాములు, హరీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, ఏఈవోలు, రైతులు, పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవలు

*మేళ్లచెరువు ఆగస్ట్ 7 ప్రభాతవార్త*



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా గురువారం పల్లకీ సేవలు, పుష్పార్చనలు, హారతులు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం.. పోతపాలు అనారోగ్యం

*మేళ్లచెరువు ఆగస్ట్ 7 ప్రభాతవార్త*



వెంకటరామాపురం గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో బేత సునిత మాట్లాడు తూ శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, డబ్బాపాలు, పోతపాలు వాడకూడదని, తల్లిపాలు అమృతంతో సమానమని, పోతపాల వల్ల శిశువులకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, పోతపాలు ఏ మాత్రం వాడకూడదని అన్నారు. బిడ్డ పుట్టిన అరగంట నుంచి 6 నెలల వరకు పూర్తిగా తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, మంచినీరు కూడా త్రాగించకూడదని, తల్లిపాల వల్ల చిన్నారులకు వ్యాధినిరోధకశక్తి, మంచి ఆరోగ్యం, మంచి తెలివితేటలు లభి స్తాయని అన్నారు. తల్లులు బిడ్డలకు పాలివ్వడం వల్ల తల్లుల ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రోజుకు 8 సార్లు తగ్గకుండా చిన్నారు లకు తల్లిపాలు ఇవ్వాలని కోరారు. తల్లిపాలలో ఉన్న అనేక పోషకాహారముల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్ కుమార్, రాంరెడ్డి, మీరాబి, నాగరాజు, శంభమ్మ, కోటేశ్వరితోపాటు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌వాసి శ్రీనివాస్‌గౌడ్‌కు డాక్టరేట్

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 7 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెంది ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న మారగోని శ్రీనివాస్‌గౌడ్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనే జ్మెంట్ విభాగంలో ఏ స్టడీ ఆన్ సర్వీస్ క్వాలిటీ అసెస్‌మెంట్ ఆఫ్ సెలక్ట్ హాస్పటల్స్ ఇన్ హైద్రాబాద్ అనే అంశంపై పరిశోధనకు సంబంధించి ఉస్మా నియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ 10వ తరగతి వరకు హుజూర్‌నగర్ పట్టణంలో చైతన్య పాఠశాలలో చదివారు. ఇంటర్ సూర్యాపేటలో, డిగ్రీ, పిజి హైద్రాబాద్ నిజాం కాలేజీలో పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్బి చదివారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ పి.వెంకటయ్య పర్యవేక్షణలో తన పరిశోధన పూర్తి చేసి థీసిస్ సమర్పించారు. అలాగే తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో బంగారుపతకం అప్పటి గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా అందుకున్నారు. పిహెచ్‌డి పట్టా పొందిన శ్రీనివాస్‌గౌడ్‌ను సహచర పరిశోధక విద్యార్థులు గైడ్ ప్రొఫెసర్ వెంకటయ్య, ఇతర అధ్యాపకులు, మి త్రులు అభినందించారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 7 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణం మున్సిపాల్టీ పరిధిలో 2వవార్డుకు చెందిన జక్కుల శ్రీకాంత్ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఎక్కువ మొత్తం డబ్బులు ఖర్చుకాగా సహాయం కోసం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఆయనకు మంజూరైన రూ.28,500ల చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్ యాదవ్, నాయకులు హనీఫ్ అందజేశారు. అలాగే పట్టణంలోని 6వ వా ర్డుకు చెందిన వేముల మౌనికకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.53 వేల చెక్కును 6వ వార్డు ఇంఛార్జ్ చింతకాయల రాము, పిఏసిఎస్ చై ర్మన్ జక్కుల నరేందర్ యాదవ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో బైరు శ్రీనుగౌడ్, ఉప్పతల శ్రీనివాస్, భూపతి శ్రీనులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్



*నేరేడుచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త :*

నేరేడుచర్ల లోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా గురువారం వృక్షాబంధన్ వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని తల్లిచెట్టుకు రాఖీకట్టిప్రకృతిపట్లఆత్మీయకృతజ్ఞత,అనుబంధం,సోదర భావాన్నిచాటారు అనంతరంపాఠశాలప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితఃవృక్షజాతి సంరక్షణ మానవాళిమనుగడకు అత్యంత ఆవశ్యకమని భూతాపం,ప్రకృతి విపత్తులు నివారించుటకు మొక్కలు నాటి వృక్షాలని సంరక్షిస్తూ పచ్చదనం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని భావితరాలకుఅందించేవిలువైనకానుక,ఆస్తి అదేఅనిఅన్నారుఈ కార్యక్రమంలో సిజెఆర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ కత్తి కోటయ్య పాఠశాల ఎకో క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పి వీరబాబు ఎంసైదులు రషీద్ జానకి రాములు శౌరి కె.వి.ఆర్ అన్నపూర్ణ ఎన్ ఎన్ రావు మాధవి నాగమణి అఫ్షాన్ ఎన్ వి భానుమతి జానయ్య వెంకటరెడ్డి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు నాగేష్ లాల్ సరస్వతి వినోద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## హనుమారెడ్డి మృతి బాధాకరం

*హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సాముల హనుమారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం బాధాకరమని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం అమరవరం గ్రామంలో హనుమారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ ,పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి , మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లు వుస్తెల లింగారెడ్డి, అద్దంకి సైదీశ్వరరావు, పుస్తెల గురువారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## మున్సిపాల్టీ ఆధ్వర్యంలో వనమహోత్సవం



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 7 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో గురువారం వంద రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 8, 9 వార్డులలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వ హించి ఇంటింటికి మొక్కలను పంపిణీ చేసి అందరు పచ్చదనం, పరిశుభ్రతకు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీని వాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు చిలకబత్తిని సౌజన్య,బొల్లెద్దు ధనమ్మ,ఇందిరాల రామకృష్ణ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగె అశోక్,పురపాలక సిబ్బంది,మెప్మాలు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరు



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 7 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ అన్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవడంతోపాటు న్యాయంగా రావలసిన ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల సాధనకై కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు యుటిఎఫ్ సభ్యత్వాన్ని పొంది పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెట్టి కమల, అన్నపురెడ్డి రాజశే ఖర్‌రెడ్డి, వడ్డాణపు రామకృష్ణ, లక్ష్మికాంత్,చిక్కుళ్ల గోవింద్,శ్రీనివాసరెడ్డి, ఇందిరాల జ్యోతి,బాణోతు శ్రీను,సైదులు, ప్రభా కర్‌రెడ్డి, అజయ్, చంద్రశేఖర్, జనార్ధన్‌రెడ్డి,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పహాడ్ లో ఈత చెట్ల ప్లాంటేషన్

*తుర్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త*

పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ఈత చెట్ల ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు నిర్వ హించారు. మండలంలో గ్రామానికి 500 మొక్కల చొప్పున 15 వేల మొక్క లను నాటించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దీపిక, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసారథి , బాలకృష్ణ, ఏపీఓ ఎర్ర నారాయణ ,ఈసీ సింగమల్లె యశోద, కార్యదర్శి మనీ ప్రసాద్, పిఏ జ్యోతి, వెంకటేష్, హిమాం, మహేష్, కానిస్టేబుల్స్ అల్వాల సత్యనారా యణ, బాలరాజు, నరసింహు లు, వెంకటేష్, బాలకృష్ణ, లక్ష్మ య్య, కృష్ణ, రాజయ్య, సద్గురు, బాలయ్య పోచమ్మ ,మల్లేష్, నారాయణ, రాములు, మంజుల, కమలమ్మ, పాల్గొన్నారు

# మునుగోడులో దిగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీమ్





మర్రిగూడ,7ఆగస్టు,ప్రభాతవార్త:
నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు జరుగుతున్నాయి. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉపఎన్నికలు రావడం ఖాయమని కనిపిస్తోంది. కొన్ని రోజులుగా తనకు కొరకరాని కొయ్యగా మారిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చెక్ పెట్టే దిశగా సిఎం రేవంత్‌రెడ్డి స్కెచ్ వేశారని ప్రచారం జరుగుతుంది. రేవంత్‌రెడ్డిని మునుగోడులో దింపారని తెలుస్తోంది. రాజగోపాల్‌రెడ్డి పార్టీనుంచి వెళ్లిపోయినా పర్వాలేదు అన్నట్టుగా ..ఇంకొకరకంగా రాజగోపాల్‌రెడ్డిని పార్టీనుంచి వెళ్లగొట్టేలా రేవంత్‌రెడ్డి టీమ్ పావులు కదుపుతున్నట్లుగా సమాచారం. అందుకే రాజగోపాల్‌రెడ్డిని టార్గెట్ చేసేలా మరో నేతను మునుగోడు నియోజకవర్గంలో తిప్పుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

గత 20 నెలలుగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న చలమల కృష్ణారెడ్డి సడెన్‌గా మునుగోడులో తిరుగుతున్నారు. మునుగోడు ప్రజలకు అండగా ఉంటానని ప్రకటించారు. రాజగోపాల్‌రెడ్డికి కౌంటర్‌గానే చలమల కృష్ణారెడ్డి ఈ ప్రకటన ఇచ్చారని ప్రచారం జోరుగా సాగుతోంది. మొదటినుంచి సిఎం రేవంత్‌రెడ్డికి స్నేహితుడుగా, వ్యాపారవేత్తగా ఉన్న కృష్ణారెడ్డి రేవంత్‌రెడ్డికి అనుచరుడు. వ్యాపారవేత్తగా ఉన్న చమల రేవంత్‌రెడ్డి పిలుపుతో కాంగ్రెస్‌లో చేరారు. 2022లో రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీకి ,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినప్పుడు చలమలను మునుగోడులో దింపారు రేవంత్‌రెడ్డి. రాజగోపాల్‌రెడ్డి వెళ్లిపోయాక నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అంతా తానే వ్యవహరించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో చలమల పోటీ చేయాలని భావించినా..ఎలాగూ ఓడిపోయే సీటు కాబట్టి వద్దని రేవంత్‌రెడ్డి వారించినట్లు తెలుస్తోంది. పాల్వాయి స్రవంతికి టికెట్‌ఇచ్చి ఆమెను బలి పశువును చేశారు.

మునుగోడు ఉప ఎన్నిక కాగానే నియోజకవర్గంలో కాంగ్రెస్ పెత్తనమంతా మళ్లీ చలమలకే కట్టబెట్టారు రేవంత్‌రెడ్డి. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా చలమల కృష్ణారెడ్డికి టికెట్ దాదాపుగా ఖాయమైంది. అయితే చివరి నిముషంలో రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో టికెట్ ఆయనకు ఇచ్చింది హైకమాండ్. రాజగోపాల్‌రెడ్డి విషయలో విషయంలో రేవంత్‌రెడ్డి ఇష్టంగా లేకపోయినా హైకమాండ్ ఆయనతో నేరుగా సంప్రదింపులు జరిపింది. రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో ,బిజెపిలోకి జంప్ చేశారు చలమల కృష్ణారెడ్డి. టికెట్‌కూడా తెచ్చుకున్నారు. అయితే చలమల పోటీతో కాంగ్రెస్‌కు కష్టాలు తప్పవని గ్రహించిన రేవంత్‌రెడ్డి పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు మళ్లీ ట్విస్ట్ ఇచ్చారు. చల్లమలను అతర్గతంగా సైలెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ సిఎం రేవంత్‌రెడ్డి సూచనతో కాంగ్రెస్‌లో చేరారు.

అయితే మునుగోడు రాజకీయాల్లోకి మాత్రం ఎంట్రీ ఇవ్వలేదు సరికదా...రాజగోపాల్‌రెడ్డికి పోటీగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలేదు. అయితే సిఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో ఆక్టీవ్‌గానే ఉన్నారు. ప్రస్తుతం రాజగోపాల్‌రెడ్డి తనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తుండటంతో రేవంత్‌రెడ్డి మరో స్కెచ్ వేశారని తెలుస్తోంది. మునుగోడులో చలమల ఎంట్రీవెనుక రేవంత్‌రెడ్డి హస్తం ఉందంటున్నారు.

అందుకే రెండు మూడు రోజులుగా తన అనుచరులతో చలమల మంతనాలు చేస్తున్నారని తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో భారీ ర్యాలీతో ఆయన మునుగోడులో పర్యటించబోతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు..చలమల ఎంట్రీఇస్తే మాత్రం మునుగోడు కాంగ్రెస్‌లో కలకలంతో మరో మలుపు జరుగనున్నట్లు తెలుస్తోంది. చలమల వస్తే రాజగోపాల్‌రెడ్డి ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తిగా మారనుందో కాంగ్రెస్ కార్యకర్తలే వేచి చూడాలి మరి....

# . మార్నింగ్ వాక్‌లో ప్రజల సమస్యలు ఆలకించి పరిష్కరించిన కలెక్టర్

## దూది వెంకటపురం గ్రామస్తులతో మమేకమైన కలెక్టర్....





రాజపేట ఆగస్టు 7 ప్రభాతవార్త
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రజల, గ్రామ సమస్యల పరిష్కారానికి రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో పల్లెనిద్ర యూత్ నా కార్యక్రమం సందర్భంగా ప్రజలతో మమేకమై వారితోటే కలిసి ఉండి నిద్రించి అన్ని వాడల్లో తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చేశారు. దీంతో దూది వెంకటాపురం లోని పేరుకుపోయిన సమస్యలు ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అవసరమైన సలహాలు సూచనలతో పాటు పరిష్కారం అయ్యాయి. రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే మార్నింగ్ వాక్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. గురువారం రోజు ఉదయం 6 గంటల నుండి కలెక్టర్ గ్రామంలోని కాలనీలోని ఇంటి ఇంటికి వెళ్లి గ్రామస్థులతో మాట్లాడుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ తిరిగారు. గ్రామంలో క్షేత్రస్థాయిలో తిరిగితేనే వారి యొక్క సమస్యలు తెలుస్తాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం జరుగుతుందని, జిల్లా అధికారులందరూ రావడం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం బాగుందన్నారు .గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని గ్రామస్తులు తెలుపగా, యాదగిరి గుట్ట ఆర్టీసీ డిఎం కి ఫోన్ చేసి మాట్లాడటంతో గ్రామానికి బస్సు పంపించారు. గ్రామానికి బస్సు రావడంతో కలెక్టర్ తో పాటు గ్రామస్థులు ప్రయాణించారు. నిత్యం గ్రామానికి రెండు సార్లు బస్సు సర్వీసు వస్తుంది అని చెప్పారు. గ్రామంలో ప్రధాన దారి పై డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో వర్షం కురిసినప్పుడు వరద ఇంట్లోకి వస్తుంది అని గ్రామస్తులు తెలుపడంతో వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని ,సిసి రోడ్లు లేని కాలనీలో సిసి రోడ్డు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వైకుంఠధామం0కు బాట లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి రాగా పరిష్కరించడం జరుగుతుందని ఉన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాని వారు ఎవరైనా ఉంటే మీ సేవ సెంటర్ లో అప్లై చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్న ఇండ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం తరుపున ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మేస్త్రీ లకు కూడా ఇంటి నిర్మాణానికి నిర్ణయించిన ధరకే ఇల్లు కట్టి ఇవ్వాలని చెప్పారు. గ్రామంలో కోరుకొప్పుల వాణి విఘ్నేశ్వర ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు భూమి పూజ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఇంకా నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారందరికీ ప్రతి సోమవారం వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, అంగన్వాడి కేంద్రం చిన్నగా ఉందని, గ్రామంలో స్థలం ఉంటే అంగన్వాడీ కేంద్రాన్ని కట్టించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల తాటి చెట్టు పై నుండి జారి పడి మరణించిన గోడిసెల శ్రీ రాములు గౌడ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఎక్సైజ్ అధికారికి ఆదేశించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా గౌడ కులస్తులకు కాటమయ్య కిట్లను ఇచ్చేలా చూస్తానన్నారు. ప్రైమరీ స్కూల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రతిజ్ఞ సమయంలో విద్యార్థులు గుణింతాలు చదవడం, ఇంగ్లీష్ లో పొడుపుకథలు తప్పుల్లేకుండా చెప్పడం చూసి, విన్న కలెక్టర్ హనుమంతరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానిం చారు. మండలంలోని అన్ని పాఠశాలల పర్య వేక్షణ చేస్తున్న ఎంఈఓ చందా రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. వర్షం పడిన సమయంలో స్కూలులో స్లాబ్‌కురుస్తుందని చెప్పడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని పంచాయతీ రాజ్ ఏఈ కి సూచించారు. ప్రైమరీ స్కూల్ లోని అంగన్వాడీ స్కూల్ లో విద్యార్థులు తో కాసేపు మాట్లాడి, వారికి బిస్కట్స్ పంపిణీ చేశారు. గ్రామంలో పశు వైద్య మెడికల్ క్యాంపు ప్రారంభించిన అనంతరం గ్రామంలో ఉన్న పశువుల కి టీకాలు ,వేయాలని వెటర్నరీ డాక్టర్లు సూచించారు నిర్వహించిగ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయించారు . గ్రామస్థులు ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడికల్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో వన మహోత్స వంలో మొక్కలు నాటారు. గ్రామంలో చెరువు కట్ట వద్ద ఈత చెట్టు మొక్కలు నాటారు .గ్రామంలోని పీర్ల కొట్టం వెనుక రోడ్డుకు మధ్యలో ప్రమాదా కరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి, వాటి స్థానంలో సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా అధికారులు, ఎంఈఓ చందా రమేష్ ఎంపీడీవో నాగవేణి ఎం పి ఓ ఆవుల కిషన్, విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారిని పద్మజ పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



చండూరు,7ఆగస్టు,ప్రభాతవార్త:
జాతీయ చేనేత దినోత్సవాన్ని చండూరు చేనేత పరిరక్షణ సేవాసమితి కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు చెరుపెల్లి కృష్ణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, సిపిఎస్ ఉపాధ్యక్షులు ఏలె శ్రీనివాసులు, సంగెపు శ్రీను, రాపోలు జగదీశ్వర్, కర్నాటి యాదయ్య, నాయకులు గంజి వెంకటేశం, పులిపాటి గోపయ్య, యువజన సంఘం నాయకులు గంజి భిక్షం, గంజి అశోక్, చెరుపల్లి నరేష్, తిరందాసు రాము, కర్నాటి నగేష్, శ్రీరాములు, రాపోలు లక్ష్మీనారాయణ, గుర్రం విష్ణుమూర్తి, పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చింతపల్లి,7ఆగస్టు,ప్రభాతవార్త:
అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించి చికిత్స పొంతుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం మండల పరిధిలోని వింజమూరులో చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వింజమూరు గ్రామానికి చెందిన భీనమోని మహేందర్(35) గ్రామంలో వ్యవసాయ పనులతో పాటు డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ తరుణంలోనే తెలిసినవారినుండి అప్పులు చేయడంతో అప్పు తీర్చే మార్గం కనబడకపోవడంతో మానసికంగా కృంగిపోయాడు. దిక్కు తోచని స్థితిలో గత నెల 25న పురుగుల మందు సేవించగా, బంధువులు గమనించి చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కంటి ఆపరేషన్ అయిన పేషెంట్లను పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు,7 ఆగస్టు,ప్రభాతవార్త:
స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిభిరంలో భాగంగా మండలంలోని బంగారిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన 6వ విడత ఉచిత కంటి వైద్య శిభిరంలో ఆపరేషన్ అవసరమైనవారి హైద్రాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించారు. ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లను ఎమ్మెల్యే బుధవారం కలిసి పేరుపేరునా పలకరించి ,పండ్లు పంపిణీ చేశారు. ఆపరేషన్ ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. మీకు నేనున్నానని భరోసా ఇచ్చారు పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, పల్లె వెంకన్న, కడారి లక్ష్మణ్‌యాదవ్, అప్పనబోయిన లింగయ్య, చండూరు మండల నాయకులు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

గట్టుప్పల్,7ఆగస్టు,ప్రభాతవార్త:
తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త , కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం తెరట్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి కె.శివ, మాజీ ఎంపిటిసి గొరిగె సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహానేత జయశంకర్ అని, నీళ్లు, నియామకాలు రావాలంటే ప్రత్యేక రాష్ట్ర అవసరమని పట్టుపట్టి ఉద్యమాన్ని నడిపించారని, ఆయన తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ప్రేమలత, ఆశావర్కర్ స్వప్న, పెరిగేలా యాదయ్య, అచ్చిన మల్లేష్, పగిళ్ల మధు, అచ్చిన యాదయ్య, తదిరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది శయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.

# తల్లిపాలలో పోషక విలువలు మెండు

### ఐసీడీఎస్ జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి

**చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త :** తల్లిపాలలో పోషక విలువలు మెండుగా ఉంటాయని ఐసీడీఎస్ జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి అన్నారు. గురువారం చిట్యాల మండలం వనిపాకల, నేరడ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ, బాలింతలకు తల్లిపాల లాభాలు, ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా నేరడలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే, ముఖ్యంగా అరగంట వ్యవధిలోపే ముర్రుపాలను ఇవ్వడం అత్యంత కీలకమన్నారు. తల్లిపాలలోని లాక్టోఫెర్రిన్, ఎంజైములు శిశువును వ్యాధుల నుంచి రక్షిస్తాయని, లైసోజైమ్, లిపేస్ వంటి ఎంజైములు జీర్ణక్రియకు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఇవి శిశువు కోసం సహజ రక్షణ కవచంలా పనిచేస్తాయని తెలిపారు. కనీసం ఆరు నెలల వరకూ తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని, ఏడో నెల నుంచి అదనపు పోషకాహారం అందిస్తూ తల్లిపాలను కనీసం రెండేళ్ల వరకు ఇవ్వాలని సూచించారు. తల్లిపాల వల్ల బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లికి



కూడా కొన్ని రకాల క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం తక్కువవుతుందన్నారు. తల్లిపాలను అమృతంలా పరిగణిస్తూ అందించడంలో తల్లి బిడ్డల మధ్య మమకార బంధం బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టంగూరి పద్మ మల్లేష్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత, హెచ్‌ఎంలు హేమ, ఉమారాణి, ఏఎన్‌ఎంలు విజయ, స్వప్న, అంగన్వాడి టీచర్లు అలివేలుమంగ, సుజాత, జ్యోతి, నాగరాణి, మేడి జానకమ్మ ఆశా కార్యకర్తలు బర్రె నీరజ, బాకి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఒక అద్భుత హస్త కళ

### డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు..!!




**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 7** తల్లిదండ్రులు మనుషులకు దేహాన్నిస్తే, ఆదేహాన్ని దాచుకునేందుకు అందమైన వస్త్రాల నిచ్చేగొప్ప వృత్తి కళాకారుడు నేతన్న అని, ప్రపంచంలోనే భారతీయ చేనేత ఒక అద్భుతమైన చేతివృత్తి అనిప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.ఈ రోజు కళాశాల ఎకనామిక్స్ , కామర్స్ విభాగాలు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్షేత్ర పర్యటనను ప్రారంభించి ప్రధానాచార్యులు మాట్లాడారు,నేత కార్మికుల జీవన శైలిని, హస్తకళను అధ్యయనం చేయడం ద్వారా చేనేత రంగంపై విద్యార్థులు సమగ్ర అవగాహన ఏర్పర కోవచ్చునని, చేనేత మహోన్నతమైన మానవశ్రమ అని, యాంత్రీకరణలో కరెంట్ మగ్గాలు ఎన్ని వచ్చినా ఇఖ్కత్ చీరనేయగలిగేది చేతి మగ్గమేనని, దేశం వ్యాప్తంగా హ్యాండ్ లూమ్ రెండో అతిపెద్ద ఉపాధి రంగమని, నేతన్నలు జాతి సేవకులని ప్రధానాచార్యులు అన్నారు.నకిరేకల్ పట్టణం చీమల గడ్డ పద్మశాలికాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎకనామిక్స్, కామర్స్ విభాగాల అధిపతి కె.హరిత అధ్యక్షత వహించగా అధ్యాపకులు రవీందర్, ఉపేందర్, నేత కార్మికులు శ్యామల గోవర్ధన్, వంశీ, లింగయ్య, ధనలక్ష్మి, నరేశ్, హ్యాండ్ లూమ్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేనేత కార్మికుల గృహాలను సందర్శించి నేతకళను, నేతకార్మికుల జీవన శైలిని వివరంగా తెలుసుకున్నారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్,పలువురు నేతకార్మికులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. చేనేతకు ప్రోత్సాహకంగా సిబ్బంది విద్యార్థులు కొనుగోలుచేశారు.

# చేనేత కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్ట్ 7*

చేనేత కళాకారులు ఆర్మీ సొల్యూషన్ నుంచి బట్టలు నేసిన సరైన ధర రాక అప్పుల పాలై వాటిని తీర్చలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి రమేష్ నేత. గురువారం జాతీయ చేనేత పద్మశాలి దినోత్సవం సందర్భంగా నార్కట్పల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నార్కట్పల్లి మండల పద్మశాలి యువజన అధ్యక్షుడు చెరుపెల్లి రఘుపతి నేత ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నేతన్న చేస్తున్న పనికి ఎటువంటి ధర లేక చాలీచాలని బతుకులను ఈడుస్తూ, ఆకలి చావులు కొనసాగుతున్నాయి, ఇకనైనా మన పద్మశాలి చేనేతల బిడ్డలను ఇప్పుడున్న ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.



పద్మశాలి కళాకారులు సుంకి శీను నేత, పిల్లలమర్రి శ్రీహరి నేత,లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి పట్టణ పద్మశాలి అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు, నామని ప్రభాకర్, పెండెం వెంకన్న, కొలను శ్రీనివాసు, వనం రమేష్, సంగిశెట్టి వేణు, చలమల్ల దశరథ, రుద్ర నాగరాజు, గంజి శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7*



శ్రావణమాసం గురువారం సందర్భంగా నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని "శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి" దగ్గర బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించు కున్నారు.భక్తులు అమ్మవారికి బోనాలు తీసుకొని వచ్చి సమర్పించినారు. ముత్యాలమ్మ గుడి దగ్గర ఉదయం నుండి సాయంత్రం వరకు బారులు తీరి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించినారు. గుడి దగ్గర భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు పర్యవేక్షించినారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాధారెడ్డిక్షపతి కమిటీ సభ్యులు గ్రామస్తులు బోనాలతో కదిలి వచ్చిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# మహాత్మా గాంధీ యూనివర్శిటీలో విద్యార్థుల ఆందోళన

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7** అటెండెన్స్ లోపం కారణంగా పలువురు



విద్యార్థులను డిటెండ్ చేసిన యూనివర్శిటీ చర్యను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆర్ట్స్ కాలేజీ వద్ద నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో వైస్ ఛాన్సలర్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, "తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు విసి చొరవ తీసుకోవాలని, లేదంటే నిరసన మరింత ఉధృతం చేస్తామని, అక్కడి నుంచి లేచే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ, ఎస్ ఎఫ్ ఐ, బి ఆర్ ఎస్ వి, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల డిటెన్షన్ విషయంలో తక్షణ చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించకపోతే యూనివర్శిటీ వాతావరణం ఉద్రిక్తతకు గురవుతుందని వారు హెచ్చరించారు.




# బాధిత కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దేశబోయిన గోపమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె నివాసంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈమేరకు గోపమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఆమె బాధిత కుటుంబానికి రూ. 5వేలు నగదు సహాయం అందించారు. ఈకార్యక్రమంలో పీఏఎస్ఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం, యాదవ సంఘం పెద్దలు దేశబోయిన భిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంశల సత్తయ్య, ఉంగరాల పటేల్, కాటం సత్తయ్య, దేశబోయిన అండాలు, దేశబోయిన మల్లేష్, దేశబోయిన లింగస్వామి, గోలి శంకరయ్య, దండు సత్తయ్య, దొండ యాదయ్య, దేశబోయిన పాపయ్య, తాటికొండ పెద్దులు, దేశబోయిన లింగయ్య, బైకాని మహేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్ల ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా సీట్ల భర్తీ

### సివిల్ ఇంజినీరింగ్: 29 సీట్లు!! ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 2 సీట్లు

నాగార్జునసాగర్.. ప్రభాతవార్త ఆగస్టు:7 టీజీ పాలిసెట్2025 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా స్పాట్ అడ్మిషన్ల ద్వారా మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపల్ ఐలయ్య తెలిపారు. అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు:సివిల్ ఇంజినీరింగ్: 29 సీట్లు.ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 2 సీట్లు తేదీలు:స్పాట్ అడ్మిషన్ దరఖాస్తులు: 05082025 నుండి 10082025 వరకు స్వీకరించబడును.స్పాట్ అడ్మిషన్ జరుగు తేదీ : 11082025 సీట్ల సంఖ్య పరిమితంగా ఉంది. అందువల్ల, ఆసక్తి గల అభ్యర్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలి.టీజీ పాలిసెట్2025లో అర్హత పొందిన, పొందని విద్యార్థులు ఇద్దరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, అభ్యర్థులు తప్పనిసరిగా తగిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.మరింత వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 9491398142, 9052571315 చిరునామా: గవర్నమెంట్ పాలిటెక్నిక్, నాగార్జునసాగర్, నల్గొండ జిల్లా, తెలంగాణ.ప్రిన్సిపాల్ ,గవర్నమెంట్ పాలిటెక్నిక్, నాగార్జునసాగర్

# భూభారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశం

**నల్గొండ టౌన్ ఆగస్టు 07, ప్రభాతవార్త:** భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం అయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ డివిజన్లోని తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు .రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు, డీటీలు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజలందరూ విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి**

**పెద్ద అడిశర్ల పల్లి, 07ఆగష్టు ప్రభాతవార్త:** మూడు రోజులకు మించి జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ, ఇన్ పేషెంట్ ,మందుల స్టాక్ రిజిస్టర్ ,తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వేను నిర్వహించడం జరుగుతున్నదని, అయితే వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రజలు సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను జ్వరం వచ్చినప్పుడు తక్షణమే డాక్టర్ ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. ప్రత్యేకించి 3 రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే నిరక్ష్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ తో చూయించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు, అన్ని రకాల జబ్బులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాక అవసరమైన



మందులు సైతం సిద్ధంగా ఉన్నాయని, అందువల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలో ఎప్పటికప్పుడు జ్వరపీడితులను గమనిస్తూ ఉండాలని, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని, ఇందుకు గాను మందులతో పాటు, ఇతర పరీక్షలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

# కల్తీ ఆహార అమ్మకాలపై ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ప్రత్యేక డ్రైవ్

*నల్గొండ టౌన్ ఆగస్టు 07, ప్రభాతవార్త:* ప్రజలకు సురక్షితమైన ఆహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా, నల్గొండ పట్టణంలో రెండు రోజుల పాటు "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" (నీళీజూ) ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఆగష్టు 6 నుంచి 7 వరకు ఎస్ఎల్‌బీసీ నుండి డీవీకే రోడ్, క్లాక్ టవర్, బస్టాండ్, మిర్యాలగూడ రోడ్డు కలెక్టరేట్ వరకు ఉన్న 60 కి పైగా హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్రూట్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, మాంసం దుకాణాలు, టీ స్టాల్స్, బేకరీలతో సహా వివిధ ఆహార వ్యాపార కేంద్రాలను ఆహార భద్రతా నిబంధనల మేరకు తనిఖీ చేశారు.యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆదేశాల మేరకు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డా. ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎం. వెంకటపతి (టెక్నీషియన్), ఎం. రమేష్ (నమూనా సహాయకుడు), ఎ. మహేష్ (డ్రైవర్) లు ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా "ఆహార భద్రతా డ్రైవ్" లో సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో పాలు, టీ పొడి, కారం, పసుపు, మసాలాలు, వంట నూనె, బిర్యానీ, స్వీట్స్, బేకరీ ఆహార పదార్థాలలో నిషిద్ధ రంగులు వాడకుండా, కొందరు చికెన్ సెంటర్ల నిర్వాహకులు అవగాహన రాహిత్యంతో రంగులు వాడుతున్నట్లు గుర్తించి నోటీసులు జారీచేయడం జరిగింది, అనుమానాస్పద పదార్థాలపై ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనంతో తక్షణ పరీక్షలు




నిర్వహించారు. మిల్కో స్క్రీన్ సహాయంతో పాల నాణ్యత పరీక్షలు నిర్వహించామని, టీపీసీ మీటర్ సహాయంతో వంట నూనెల నాణ్యత పరీక్షలు నిర్వహించి పరిమితికి మించి వేడిచేసి వంట నూనెలను అక్కడికక్కడే ద్వసం చేసారు. రోడ్ ప్రక్కన ఉన్న పండ్ల దుకాణాలలో తనిఖీలు నిర్వహించి నిషేధిత కార్బైడ్ మరియు ఆపిల్స్ పైన కృత్రిమ మైనపు కోటింగ్ వేస్తె కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులను అవగాహన కల్పించడం జరిగింది. అనుమతులు లేని వ్యాపారాలపై, పరిశుభ్రత పాటించని హోటళ్లపై నోటీసులు జారీ చేయబడ్డాయి. గడువు తీరిన, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆరోగ్యానికి హానికరమైన కొన్ని అనుమానాస్పద ఆహార పదార్థాలను స్వాధీనం చేసి అక్కడికక్కడే ధ్వంసం చేశారు.వ్యాపారులు నాన్‌ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలలో, న్యూస్ పేపర్లు వంటివి ఆహారం నిల్వ చేయడానికి వాడరాదని, నిషిద్ధ రంగుల వినియోగం, పదేపదే నూనెను వాడటం వల్ల జీర్ణకోశ సంబంధ ఆరోగ్య సమస్యలు వస్తాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో, నికోటిన్ కలిగిన గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తులపై నిషేధం ఉన్న అవగాహన లోపంతో కొన్ని చిన్న చిన్న దుకాణాలు, పాన్ షాపులలో అమ్ముతున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేసి, స్వాధీనం చేసుకున్న నిషేధిత పదార్థాలను వీడియో రికార్డు చేసి ధ్వంసం చేయనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు. ఇటువంటి నిషేధిత పదార్థాల విక్రయంపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.అన్ని ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ తీసుకొని, కల్తీకి పాల్పడకుండా నిబంధనల మేరకు వ్యాపారం నిర్వహించాలని, ఉల్లంఘు నలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని భవిష్యత్తులో ఇటువంటి తనిఖీలు మరింత కఠినంగా ఉంటాయని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి పేర్కొ న్నారు. అనుమానాస్పద ఆహార వ్యాపారాలపై ప్రజలు నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని ఆమె సూచించారు.

# క్యూబా ప్రజలకు అండగా ఉందాం కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటుదాం

**నల్గొండ టౌన్ ఆగస్టు 07, ప్రభాత వార్త:** అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉందామని కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటుదామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణంలో క్యూబా సంఘీభావనిది విరాళాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈరోజు క్యూబా ప్రజలు ఉన్న పరిస్థితుల్లో అనేక రూపాల్లో అంతర్జాతీయ సంఘీభావం అవసరం ఎక్కువగా ఉన్నదని అన్నారు. క్యూబన్ విప్లవ సారధి కామ్రేడ్ ఫెడరల్ కాస్ట్రో శతజయంతి మరియు క్యూబా విప్లవ 66వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక, వస్తు రూపంలో సంఘీభావం తెలియజేయాలని భారతదేశంలోని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా నిర్ణయించిందని అన్నారు. ఆ కమిటీలో భాగస్వామిగా ఉన్న సిఐటియు కార్మిక సంస్థ అంతర్జాతీయతో పని చేస్తుందని అన్నారు. ప్రపంచంలో ఏ కార్మికుడు, ప్రజలు కష్టంలో ఉన్న వారికి అండగా సిఐటియు నిలబడుతుందని అన్నారు. అందుకోసమే సిఐటియు క్యూబా సంఘీభావ నిధి విరాళాల సేకరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యూబాపై అమెరికా విధిస్తున్న ఆంక్షలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి చేసిన 31 తీర్మానాలను అమెరికా తిరస్కరించిందని, క్యూబా వ్యతిరేక శక్తులకు టెర్రరిస్టులకు మిలియన్ డాలర్లను ఖర్చు చేస్తూ క్యూబాను అస్థిరపరిచేందుకు అమెరికా నిరంతరం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. భారతదేశ ప్రభుత్వ రంగ పరిశ్రమల నాశనం వెనుక అమెరికా హస్తం ఉంది మన కార్మిక చట్టాలు అన్నింటిని రద్దుకు అమెరికా ఒత్తిడే కీలకమని అన్నారు అమెరికా వల్లే భారతీయ పరిశ్రమలెన్నో విలవిలలాడి మూత పడుతున్నాయని అందుకే మనకి ఎవరు శత్రువు క్యూబాకు కూడా అమెరికా శత్రువు అందుకని రాష్ట్రంలో ఉన్న ప్రతి కార్మికుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగంగా క్యూబా సంఘీభావం నిధి విరాళాలు ఇచ్చి తమ అంతర్జాతీయతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి, నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అవిరేషు మారయ్య, కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, కోశాధికారి వీరబాబు, టిఎస్పిసిఎల్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకన్న, కోశాధికారి రామకృష్ణ, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, కార్యదర్శి శంకర్, ఎలక్ట్రిసిటీ డిసిఎం డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు వేముల వెంకన్న, వివిధ సంఘాల నాయకులు సల్ల యాదయ్య, యాదగిరి రెడ్డి, చంద్రశేఖర్, లోడంగి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# రైతులకు చట్టాలను చుట్టం చేయడమే లక్ష్యం.....



**చింతపల్లి ఆగస్టు 7ప్రభాత వార్త :** రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, భూ సమస్యలను పరిష్కరించేందుకు ఖిభూ భారతిఖి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులకు ఇది ఓ వరంలాంటిదని భూభారతి చట్టం రూపకర్త, లీఫ్స్ సంస్థ ఆర్గనైజర్ భూమి సునీల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు సాగు న్యాయ యాత్ర కార్యక్రమం లో భాగంగా లీగల్ ఎంపవర్‌మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) ఆధ్వర్యంలో రైతులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా న్యాయవాది,భూమి, వ్యవసాయ చట్టాల నిపుణులు,భూ భారతి రూప కర్త భూమి సునీల్ హాజరై రైతుచట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకుండా పోయిందని, దుక్కి దున్నే నాటి నుంచి పండించిన పంటను మార్కెట్లో అమ్మే దాకా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల హక్కులు, సాగు చట్టాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జూలై 28 నుంచి అక్టోబర్ 2 వరకు 800 పైచిలుకు గ్రామాల మీదుగా 2,400 కిలోమీటర్ల పర్యటన సాగుతుందని తెలిపారు.నాణ్యత లేని విత్తనాలు ఎరువులు పురుగుల మందుల వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందని, మార్కెట్లో జరిగిన మోసాలకు పంటల బీమ అందనప్పుడు చట్టాలతో రైతులకు అవసరం ఏర్పడు తుందని, చట్టాలను వినియో గించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. దేశంలో 60 శాతం మందికి పైగా జీవనాధారం వ్యవసాయ మని రైతులకు సేవలందిస్తే సాగు రక్షించబడుతుందని తెలిపారు. రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా సాగు న్యాయ యాత్ర చేపట్టామన్నారు. విత్తనాలు కొన్నప్పుడు రసీదు తప్పక తీసుకోవాలని, నాణ్యమైన విత్తనం రైతు హక్కు అని, నాణ్యతలేని విత్తనాలతో నష్టం జరిగితే పరిహారం పొందవచ్చునని తెలిపారు. భూమి, విత్తనం, సాగు నీరు, పంట రుణాలు, పంటల భీమా మరియు వ్యవసాయ మార్కెట్లకు సంబంధించి అమలులో ఉన్న కీలక చట్టాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని రైతులకు అందజేస్తు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో రైతు సంక్షేమ కమిషన్ కోదండరెడ్డి పిఏ హరి వెంకట ప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గున్న రాజేందర్ రెడ్డి, అడ్వకేట్స్ జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, మండల రెవెన్యూ అధికారి రమాకాంత్ శర్మ, మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు మోనిక, మధు, నరసింహ, అనంత లక్ష్మి, శ్రీలత, ప్రియాంక,రైతుల పాల్గొన్నారు.

# రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు

**చింతపల్లి ఆగస్టు 7ప్రభాత వార్త:!!** వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు కొరకు అప్లికేషన్ ఫామ్,పట్టాదారు పాస్ బుక్,డి డి ఒరిజినల్,ఆధార్ కార్డు ( జిరాక్స్)ఆర్సీ (ట్రాక్టర్ పనిముట్ల కొరకు),పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఈ నేల 15లోపు మండల విస్తరణ అధికారులకు అందజేయాలనీ కోరారు.ఎస్సీ ఎస్టీ లకు ఐదు ఎకరాల లోపు గల జనరల్ రైతులకు 50శాతం ఇతరులకు 40శాతం రాయితీ వస్తుందన్నారు.కేటగిరి వారీగా అందుబాటులోఉన్న పనిముట్ల వివరాలు బ్యాటరీ /ఫ్రూట్/ మాన్యువల్ పంపులు 131,పవర్ స్ప్రేయర్ 17,రోటవేటర్8, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ 2,డిస్క్ హేరో/కల్టివేటర్/ ఎంబిప్లవ్/కేజవీల్8,బండ్ ఫార్మర్ నాన్ పిటిఓ 1,బండ్ ఫార్మర్ పిటిఓ 1,పవర్ వీడర్ 1,బ్రష్ కటర్ 2,పవర్ టిల్లర్ 1,మైజ్ షెల్లర్ 1,స్ట్రా బ్యాలెర్స్ 1 అందుబాటులో వున్నట్టు శ్రావణ కుమారి తెలిపారు.

# నులి పురుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

భువనగిరి ,ఆగస్టు 7 ప్రభాతవార్త



:జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.గురువారం జాతీయ నులిపురుగుల నియంత్రణ దినోత్సవం కార్యక్రమం నిర్వహణ పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ 01 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజల్ మాత్రలు అందజేయాలన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 01 నుంచి 19 ఏళ్లవారికి ఆల్బెండైజర్ మాత్రలు వేయాలని ,ఈ నెల 11 తేదీన నిర్వహిస్తున్న జిల్లా నులిపురుగుల దినోత్సవంలో పిల్లలందరికీ ఆల్బెండజలు మాత్ర మింగించడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు, జిల్లాలో 1,43,789 మందికి పిల్లలకు ఈ మాత్రలు వేయాలని ,01 నుంచి 02 సంవత్సరాల మధ్య చిన్నారులకు సగం మాత్ర పొడిచేసి పాలు లేదా నీటిలో కలిపి తాగించాలని, 03 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర మింగించాలన్నారు. పిల్లలలో రక్తహీనత పోషకాహార లోపము నివారించడానికి ఇది దోహదపడుతుందన్నారు. డా. మనోహర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, జాతీయ నులిపురుగుల నియంత్రణ దినోత్సవ కార్యక్రమము ఆగస్టు 11 , మాప్ అప్ డే:ఆగస్టు 18 న బాలబాలికలకు నులి పురుగులు నివారించేందుకు ప్రతి సంవత్సరం రెండు సార్లు నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలు, వేద పాఠశాలలు, మదర్సాలు, అనాథ శరణాలయాలు ,బడి బయటి పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయబడతాయి.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత

బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటించాలని ఎక్సైజ్ సీఐ పీ. నరేందర్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల కంఠమహేశ్వర స్వామి ఆలయం ముందుగల ఈత వనంలో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సంఘం ఆధ్వర్యంలో గురువారం వనమహోత్సవం లో భాగంగా ఖర్జూర, ఈత మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణతో భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గీత పారిశ్రామిక కార్మికులు విరివిగా ఈత మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బండమీది జంగయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు ఎరుకల బిక్షపతి గౌడ్, చంద్ర గాని బాలకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్, ఎక్సైజ్ కానిస్టేబుల్



శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్ సాజిద్ అలీ, గీత పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు దూసరి నరసింహ్మ గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, పంజాల ఆంజనేయులు గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, దేశం ముత్యాలు గౌడ్, చంద్ర గాని కొండల్ గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం

భువనగిరి రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త

:రాష్ట్ర భవిష్యత్తు బిజెపితోనే సాధ్యమని, ప్రజలు మోడీ పాలన పట్ల సానుకూలంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని రామచంద్ర రావుకు గజమాలతో స్వాగతం పలికారు. సాయిబాబా ఆలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన వీధుల గుండా ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన బిజెపి జిల్లా కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిజెపి పై నిందలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీని ప్రధానమంత్రిని చేసిన ఘనత బిజెపికే దక్కిందని, కాంగ్రెస్ పార్టీ మోసపూరితంగా బీసీ రిజర్వేషన్ల నినాదం చేస్తున్నారని నిజానికి ధర్నా చేస్తున్నది ముస్లిం బీసీ రిజర్వేషన్ అమలు చేయడానికి అని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే స్థానిక



సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో భాగంగా మూసి ప్రక్షాళన చేస్తానని మాట తప్పారని, రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేశారని, స్కాలర్షిప్ లను విడుదల చేయకుండా విద్యార్థులను మోసం చేశారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ 10!! ముస్లింలను కలిపి బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజా పాలన అంటూ హామీలు అమలు చేయకుండా బిజెపి పై నిందలు వేస్తున్నారని ప్రజలు గమనించాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శి ,గిర్ధవర్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

భువనగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త :

మోత్కూర్ మండలం పాలడుగు పంచాయతీ కార్యదర్శి ని , గిర్దావర్ లను సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు.మోత్కూరు మండలం పాలడుగు పంచాయతీ కార్యదర్శి ని పంచాయతీ సెక్రెటరీ శోభన్, మోత్కూర్ గిర్ధవర్ శ్రీనివాస్ లుకల్యాణలక్ష్మి ్ర చెక్ అనర్హులకు ఇవ్వటం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. విషయం కలెక్టర్ దృష్టికి రాగానే వెంటనే విచారణ జరిపించాలనిభువనగిరి ఆర్డీఓ కి ఆదేశాలు జారీచేశారు. తహసీల్దార్ , ఆర్డీఓ నివేదికల ప్రకారం కనీసం సమగ్ర విచారణ జరపకుండా కల్యాణలక్ష్మి ్ర మంజూరికి కారణం అయ్యారని,వారి నివేదిక ఆధారంగా పంచాయతీ కార్యదర్శి ని , గిర్దావర్ ని సస్పెండ్ చేయడం జరిగిందని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి తప్పులు ఎవరు చేసినా వారిని సహించేది లేదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## 9మంది పంచాయతీకార్యదర్శుల సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ

భువనగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త :

యాప్ సెల్ఫీ దిగి తమ హాజరు నమోదు చేయాల్సి పంచాయతీ కార్యదర్శులు బోగస్ హాజరు శాతాన్ని సృష్టించారని,యాదాద్రి భువనగిరి జిల్లాలో సస్పెండ్ గురైన 9 మంది పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్ ను ఎత్తివేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతారావు ఉత్తర్వులుజారీ చేశారు. , ఇంచార్జ్ ధర్మోజిగూడెం కార్యదర్శి పి. రామకృష్ణ, మోత్కూరుమండలం దాచారం పంచాయతీ కార్యదర్శి పి.యాదగిరి, గుండామండలం వస్తకొండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ తుర్కలషాపురం కార్యదర్శి ఎండి. ఇస్మాయిల్, అదే మండల పరిధిలోని అంబాలపంచాయతీ కార్యదర్శి టి. సైదులు, సంస్థానా నారాయణపురం మండలంపల్లగట్టుతండా పంచాయతీ కార్యదర్శి పి. గంగారాముల సస్పెన్షన్ ఎత్తివేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకేసారి జిల్లాలో 9 మంది పంచాయతీకార్యదర్శులను సస్పెండ్ చేయంతో పాటు ఆరుగురు ఎంపిఓలకు షోకాజ్నోటీసులు జారీ కావడం ఇదే ప్రథమం. కాగా పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్ ఎత్తివేసేందుకు ఉద్యోగ సంఘాల నేతలు చేసిన కృషి ఫలించడంతో సమస్య సద్దుమనిగింది.

భువనగిరి




## బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు ఘన స్వాగతం

బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్. రామచంద్రారావు నియామకం తర్వాత మొట్టమొదటిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద బిజెపి మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికి, భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిలు కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, ఏల చంద్రశేఖర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు అప్పి రెడ్డి శ్రీధర్ రెడ్డి, ధరావత్ బాల్య నాయక్, మండల ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శిలు మోటే మహేష్, రాంపల్లి రేణుక, గాడి రమేష్, మండల యువ మోర్చా అధ్యక్షులు కాసగోని వంశీ గౌడ్, ఉపాధ్యక్షుడు కోతి ప్రదీప్ గౌడ్, సీనియర్ నాయకులు గూడూరు నరోత్తం రెడ్డి, కొలాన్ లక్ష్మారెడ్డి, భువనగిరి స్వామి గౌడ్, నీలం లక్ష్మయ్య, కడెం పాండురంగం, దాసబోని వెంకటేశ్, కడెం సాయి ప్రసాద్, ఎరుకల యాదగిరి గౌడ్, బూత్ అధ్యక్షులు మంద శ్రీశైలం, బర్మా గణేష్, కురమిండ్ల భాస్కర్, జల్లి అభిలాష్, దుంప శ్రీధర్ రావు, తంతరపల్లి అమర్ లింగం గౌడ్, బుచ్చ నాయక్, మహిళా నాయకురాలు మమత భారీ ఎత్తున బిజెపి పదాధికారులు సీనియర్ నాయకులు బూతు అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల కృతిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలతో పాటు కొండమడుగులోని లాన్సర్ పెయింట్స్ నీ జిల్లా వ్యవసాయ అధికారి పి.వి రమణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు నిలువలు, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భారం లేకుండా నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని అన్నారు. రోజువారీగా నోటీస్ బోర్డులో ఎరువుల ధరల పట్టిక ఓపెనింగ్ క్లోజింగ్ బ్యాలెన్స్ను సూచించాలని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రైతులు తమకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని, తెలియజేసిన ఎరువులకు రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకటేశ్వర రావు, ఏఈఓ ఉమామహేశ్వరి, ఉదయ్ కిరణ్ లు ఉన్నారు



## మిర్యాలగూడలో సాండ్ బజార్ ప్రారంభం

మిర్యాలగూడ. ఆగస్టు 7 ప్రభాతవార్త

ఇసుక అక్రమ దందాని అరికట్టి, నిర్దరిత ధరలకు ఇసుక అందుబాటులో ఉంచేందుకే మిర్యాలగూడలో సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు మైనింగ్ శాఖ ఎండి, వైస్ చైర్మన్ భవేష్ మిశ్రా అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చొరవ తో గురువారం పట్టణంలో ని చింతపల్లి క్రాస్ రోడ్ వద్ద తెలంగాణ మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భవేష్ మిశ్రా మాట్లాడుతూ నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సౌకర్యం నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో సాండ్ బజారు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొదటి సాండ్ బజారుని మిర్యాలగూడలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్న మిశ్రా సామాన్యులకు అందుబాటు ధరలో టన్ను ఇసుక కేవలం రూ.1250లకే విక్రహిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ నిర్దరిత ధర కన్నా తక్కువ ధరకు ఇసుక అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల సొంతయింటి కల సాకారం చేయడం కోసం తక్కువ ధరకు ఇసుకతో పాటు, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో చర్చించి ఒక్కో సిమెంట్ బస్తాపై



రూ. 50 డిస్కౌంట్ ఇవ్వాలని ప్రతిపాదన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇటుకలు సైతం మార్కెట్ ధర కన్నా ఒక రూపాయి తక్కువకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి జాకోబ్, తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హరి బాబు. ఎంపీడీవోలు శేషగిరి శర్మ. మాతంగి రమేష్. డి ఈ వెంకన్న. డిటి రజనీకాంత్. ఆర్ ఐ లు ఠాగూర్ రామకృష్ణ. కృష్ణయ్య సత్యనారాయణ. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. తాజా కౌన్సిలర్లు శేఖర్ రెడ్డి. నర్సి రెడ్డి. జానీ. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. వార్డు ఇన్చార్జులు పొదిల వెంకన్న యాదవ్. నాగునాయక్. అబ్దుల్లా. యూత్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేత

మిర్యాలగూడ. ఆగస్టు 7 ప్రభాతవార్త



పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాల కొరకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాష్యా నాయక్ అన్నారు. గురువారం బ్రహ్మదేవర సంతోష్, మీనా దంపతుల పాప అన్విత పుట్టిన రోజు సందర్భంగా 120 మంది విద్యార్థులకు పెన్సిల్స్, పెన్స్, క్రేయాన్స్, బిస్కెట్లు అందజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మి ౣ నారాయణ, జానయ్య, ఉషారాణి, ఉమా మహేశ్వరీ, యుగంధర్, నరేష్ బిక్షపమ్మ, సిబ్బంది భూలక్ష్మి ౣ, మదారమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ చట్టాలపై అవగాహన అవసరం



మిర్యాలగూడ. ఆగస్టు 7 ప్రభాతవార్త

భూ భారతి సహా ఇతర రెవెన్యూ చట్టాలపై రైతులకు అవగాహన అవసరం అని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, భూ భారతి చట్టం రూపకర్త, ధరణి కమిటీ సభ్యులు ఎం. సునీల్ అన్నారు. మిర్యాలగూడ సాగు న్యాయ యాత్రలో భాగంగా మిర్యాలగూడ రైతు వేదికలో గురువారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడారు. సాగు రంగంలో చట్టాల పాత్ర పెరుగుతుందని, చట్టాలు వినియోగించుకుంటే ఏరువాక సాఫీగా సాగుతుందని ఆయన అన్నారు. లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం అనే నినాదంతో తీసుకొని వెళ్తున్నామన్నారు. అనంతరం లీఫ్స్ పోస్టర్స్ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మన్ ఓఎస్డి శ్రీహరి వెంకటప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లీఫ్స్ సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు అభిలాష్, జీవన్, మల్లేశ్, ప్రవీణ్, సందీప్, ఇంచార్జి ఎడిఎ డి. సైదా నాయక్. వ్యవసాయ అధికారులు కిషోర్ నాయక్. సరిత. ఏ ఈ ఓ లు ఆఫ్రిన్. గోపి. రమేష్. సైదులు. ప్రియాంక. లావణ్య. నితిన్. ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఉపాధ్యాయులకు దరఖాస్తుల అహ్వానం

మిర్యాలగూడ, అగస్టు 7 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జూనియర్ కళాశాలలోఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించేందుకు అర్హులైన మహిళా ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారిణిజి. పార్వతి గురువారం తెలిపారు. గురువారం స్థానికంగా అమె మాట్లాడుతూ ఎంఎస సి, బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన మహిళలుదరఖాస్తు చేసుకోవాలన్నారు. అసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 9వ తేది సాయంత్రం 5గంటల వరకు మిర్యాలగూడ కేజీబివినందు నేరుగా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు పట్ల కాలనీవాసుల హర్షం

### -తాజా మాజీ కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ, అగస్టు 7 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో లోఓల్టేజి సమస్య పరిష్కారం కోసం గురువారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ గురించి ఇటీవల అలయ కమిటి సభ్యులు, కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లుమంజూరు చేయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఏఇ ఎన్. రవీందర్‌రెడ్డి, లైన్‌మెన్ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకట్‌రెడ్డి, ఓరుగంటి శివ, వాసశంకర్, అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త:

వన మహోత్సవం లో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలో విజయవంతంగా 2 లక్షల వివిధ రకాల మొక్కలు నాటడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 20 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పెట్టుకోగా, బుధవారం నాటికి 14 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని 17 మున్సిపాలిటీలలో అధికారులు వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందచేత

మాడుగులపల్లి, ఆగస్టు 07ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని, అనారోగ్యం తో ఆసుపత్రిలో చేరి వారికి, వైద్యసహాయంగా ముఖ్యమంత్రి సహాయానిధి కింద నగదు మంజూరి కావడం పేదలకు ఆర్థిక సాయంగా ఉపయోగ పడుతుందని, తోపుచర్ల గ్రామంలో, కేసాని రాములు, వేముల రాములు, గున్ రెడ్డి ప్రమీల, ఏరెడ్ల సీతమ్మలకు ముక్యమంత్రి సాయహనిధి చెక్కులను మాజీ సర్పంచ్ మంగా యాదయ్య తో కలసి అందచేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ గౌడ్ తెలిపారు. కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులున్నారు.

## కొత్తగూడెంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

మిర్యాలగూడ. ఆగస్టు 7 ప్రభాతవార్త

పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గురువారం ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా గ్రామం లోని మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు వండి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దెల శ్రీలతవిక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



మాడుగులపల్లి, ఆగస్టు 07ప్రభాత వార్త

మధ్యాహ్నం భోజన కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులపై, విద్యా శాఖ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన మధ్యాహ్నం భోజన కార్మికులు, సిఐటీయూ నాయకులను గురువారం అరెస్టు చేసిన పోలీసులు. తమకు రావలసిన బిల్లులపై హైదరాబాద్, లోని విద్యా శాఖ కార్యదర్శి కార్యాలయానికి బయలు దేరిన కార్మికులను అరెస్టు చేయడం సరికాదని, ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే బిల్లులు మంజూరి చేసి, పెంచిన వేతనాన్ని అమలు చేయాలనీ సిఐటీయూ నాయకులు రొండి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి : ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ

**నేరేడుచర్ల,ఆగస్టు 7, ప్రభాతవార్త:** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి వెంకట్ రమణ అన్నారు. గురువారం జన విజ్ఞానవేదిక సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయము, శాస్త్రీయ దృక్పథం పైన నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు విధిగా శాస్త్రీయదృక్పథం, మానవతా, సంస్కరణ, అభిలాష, ప్రశ్నించే తత్వాన్ని



పాటించాలని సూచించారు. తెలంగాణ విద్య వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్లు మాట్లాడుతూ మంత్రాలు, తంత్రాలు, బాణామతి, చేతబడి తదితర మూఢనమ్మకాలను విశ్వసించొద్దన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్వాతంత్రోద్యమం ఆశయాలను రాజ్యాంగ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి పౌరుడు ముందుకు సాగాలని కోరారు. సమ భావంతో పరస్పర గౌరవంతో జీవించే సమాజాన్ని స్థాపించాలని తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణతి, కేవెల్ నరసింహారావు, శ్రీనివాసులు, నరసింహాచారి, గణేష్, వీరు, ప్రసాద్, వెన్నెల, అపర్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ కుట్ర పోకల వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



బీసీ రిజర్వేషన్ బిల్లు ఒక దగాకోరు కాంగ్రెస్ పార్టీ కుట్రని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం గరిడేపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ బిల్లు పేరుతో న్యాయవంచనకు పాల్పడుతూ ముస్లింల రిజర్వేషన్ల కోసం డ్రామాలు షురూ చేసిందన్నారు. మత పరమైన రిజర్వేషన్లు లేనప్పటికి తెలంగాణ వ్యాప్తంగా బోగస్ సర్వే నిర్వహించి హిందువులైన బీసీల పేరుతో తన కాంగ్రెస్ కపట నీతిని బయట పెట్టుకుందన్నారు. క్రిస్టియన్ గా మారిన వారిని బీసీలుగా చూపించకుండా కేవలం ముస్లింల ఓట్ల కోసం బరితెగింపు రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కేంద్రం మీద నెపం పెట్టడం మానుకొని, నికార్సైన ముస్లిం ఇతర బీసీ బిల్లును పొందుపరిచి కేంద్ర ప్రభుత్వ గెజిట్ కోసం పంపాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఆగ్రహ జ్వాలలు కాంగ్రెస్ పార్టీ చవిచూడాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణ లు మానుకొని సక్రమమైన పద్ధతిలో ముస్లిం ఇతర బీసీ బిల్లు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం

**హుజూర్‌నగర్ రూరల్,ఆగస్టు 07,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందని హుజూర్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతనరేషన్‌కార్డులు అందించడం జరిగిందన్నారు. హుజూర్ నగర్‌నియోజకవర్గంఅభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బూసిపల్లి మల్లారెడ్డి ,గ్రామకార్యదర్శి ప్రవీణ్,బిల్‌కలెక్టర్ మంగమ్మ ,కామళ్ల ఆనంద్ , గుజ్జుల పిచ్చిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్కవరంలో 10న ముత్యాలమ్మ జాతర

**హుజూర్‌నగర్,రూరల్,ఆగస్టు 7, ప్రభాతవార్త:**



మండలంలోని లక్కవరం గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతరలో భాగంగా గురువారం చల్లకుండ ఎత్తే కార్యక్రమం నిర్వహించారు.ఈ నెల 10న నిర్వహించే ముత్యాలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా మహిళలు, భక్తులు అమ్మవారికి బోనాలు మొక్కులు చెల్లించుకోవడానికి అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చామకూరి గురుపాదం, ఎడ్ల కోటిరెడ్డి,చవగాని సైదులుగౌడ్, బాడిశ నాగార్జునసాగర్, చామకూరి మధు, వెంకటేష్, శ్రీను ,మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన ర్యాలీ

**నేరేడుచర్ల, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 67వ రోజు గురువారం 7వ వార్డులోని రామాపురం లో తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ,ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. రామాపురం నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటువీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు సహకరించాలి

**నేరేడుచర్ల ,ఆగస్టు 7 ,ప్రభాతవార్త:** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని పున్న నాగిని కోరారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేరేడుచర్ల పాలకీడు మండల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా రెండు మండలాల లోని 54 పాఠశాలలు, 85 69 మంది పాఠశాల పిల్లలు, 38 అంగన్వాడీలలోని 1135 మంది పిల్లలు అందరికీ మధ్యాహ్న బోజన అనంతరం2 నుండి 19 సం.ల పిల్లకు 400 మిల్లీ గ్రాముల 1 మాత్ర ఈ మాత్రలు వేసి నులి పురుగుల నివారణకు చేయూతనివ్వాలని కోరారు.ఈ క్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నేరేడుచర్ల ,ఆగస్టు 7 ,ప్రభాతవార్త:**



నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయనున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి ,హాస్పిటల్ మానేజ్మెంట్ బృందం వీరేంద్ర చారి ,క్లబ్ జిల్లా చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కీత కనకయ్య ,గ్యాట్ మెంబెర్ చిత్రం విశ్వనాథ్,క్లబ్ సభ్యులు గంధం శావయ్య,తుమ్మలూరి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాగాయకుడు గద్దర్ వర్ధంతి

**గరిడేపల్లి,ఆగస్ట్7, ప్రభాతవార్త :**



ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్ రెండవ వర్ధంతిని గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా కళాకారుడు బాది నరసయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తన పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆలపించిన ప్రతి పాటలో ప్రజా చైతన్యం కళ్ళకు కట్టినట్టు కనిపించేదని తెలిపారు. ఎంతోమంది ప్రజా గాయకులకు కళాకారులకు ఆయన ఆదర్శంగా నిలిచారని తెలిపారు. తుదిశ్వాస విడిచే వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగిన వీరుడని ఆయన కొనియాడారు. ప్రజా చైతన్యం కోసం ఆయన నడిచే బాటలో ఎన్నో ఇబ్బందులు వడుదుడుకులు ఆటుపోట్లు ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పటికీ వాటన్నింటినీ ఎదుర్కొంటూ ప్రజల్లో చైతన్యం నింపిన కళాకారుడని ఆయన పేర్కొన్నారు. నేడు ఎంతోమంది ప్రజా గాయకులు కళాకారులు తయారయ్యారు అంటే దానికి గద్దర్ స్ఫూర్తిదాయకమని తెలిపారు. పాలకుల తీరును ఎండగట్టడంలో , ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు రావడం కోసం తాను పాడిన పాటనే ఆయుధంగా తయారు చేసుకున్నారని తెలిపారు. గద్దర్ ఆలపించిన పాట లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పాలకుల అనుసరిస్తున్న తీరు కళ్ళకు కట్టినట్లు ఉండేదని తెలిపారు. కళారూపాలను ప్రదర్శించడంలో, చైతన్యవంతమైన పాటలను ఆలపించడంలో ఆయనకు ఆయనే సాటి అని, అలాంటి గాయకులు అరుదుగా ఉంటారని ఆయన తెలిపారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాకారులు మైబు, తిరపమ్మ, వేద స్వామి, జ్యోతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశా

యాదగిరిగుట్ట, ఆగస్టు 7 ప్రభాతవా ర్త

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తెలిపారు గురువారం ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నానంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పార్టీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా శ్రీ స్వామి వారి ఆశీస్సులు తీసుకునేందుకు వచ్చినట్లు తెలిపారు. స్వామి వారిని పూజించి దర్శించిన తర్వాత తనకెంతో అధిక సంతోషం కలిగిందని అన్నారు. ఇప్పటివరకు 16 జిల్లాలలో పర్యటన జరిగినట్లు



వివరించారు. ప్రజలందరికీ శ్రీ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు దేవాలయ అధికారులు అర్చకులు ఆలయం మర్యాదలతో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ఘన స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో ముఖమండపం లోని ధ్వజస్తంభ దర్శనం అనంతరం స్వయంభులను దర్శించుకోగా అర్చకులు గోత్రనామార్చనలు చేశారు. అనంతరం సువర్ణ పుష్పార్చన మూర్తులను దర్శించుకున్న రామచంద్రరావుకు వేద ఆశీర్వచనమండపంలో అర్చక బృందం వేద ఆశీర్వచనం చేశారు. శ్రీ స్వామివారి విశేష శాల్వను మెడలో వేసి తీర్థప్రసాదాలు అందజేశారు. మొదటిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు కొండ కింద బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పలువురు సత్కరించగా స్వాగత ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు.




## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



యాదగిరిగుట్ట, ఆగస్టు 7 ప్రభాతవార్త

య్యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారౌ అనంతరం చేనేత కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్ మాట్లాడుతూ పద్మశాలీలందరూ ఐక్యంగా ఉండి పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేశం, కోశాధికారి మెరుగు మధుసూదన్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన రఘునాథపురం వాసులు



రాజాపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకు రఘునాథపురం పద్మశాలి సంఘం తరఫున గురువారం నేతన్నాల సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ చేనేత శాలువతో సత్కరించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా రామచంద్రరావుకు స్వాగతం పలికారు.

## ఎంఈఓ చందా రమేష్ కు సత్కారం

రాజాపేట ఆగస్టు 7 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని సకల దేవతలను ఎంఈఓ చందా రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో చందా రమేష్ ను సాధారణంగా ఆహ్వానించి చేనేత శాలువాతో సత్కరించారు. ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు మార్త జగదీష్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## కొండ్రెడ్డి చెరువు గ్రామంలో సమస్యలు పరిష్కరించండి

రాజాపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాజపేట మండలం కొండ్రెడ్డి చెరువు గ్రామంలో సమస్యలను పరిష్కరించాలంటూ యువత కార్యదర్శికి గురువారం వినతిపత్రం అందజేశారు. మెయిన్ రోడ్డు పైన డ్రైనేజ్ వ్యవస్థ అస్తమయం అయిపోయిందని నడవలేని పరిస్థితి ఉన్నదని, త్రాగునీరు పక్క గ్రామాల నుండి తెచ్చుకోవడం జరుగుతుందన్నారు గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఒకటో వార్డు లో సిసి రోడ్ పూర్తి చేయాల్సిందిగా వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాజే ప్రకాష్, చందు స్వామి, నరేందర్, చరణ్, జశ్వంత్ లున్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

తుర్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



త్తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పిఎస్సి సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డి లు మాట్లాడుతూ ఈనెల 11 నుండి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, హెచ్ వి దయామని ఎంపీహెచ్ఏలు జానీ పాషా, సునీల్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు

## మితిమీరిపోతున్న ఇసుక మాఫియా..

### రెవెన్యూ అధికారులకు పోలీసులకు తలనొప్పిగా మారిన ఇసుక అనుమతి... .బెదిరింపులకు, బ్లాక్ మెయిల్ లకు గురవుతున్న వైనం

రాజాపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

ర్తాజపేట మండలంలో ఇసుక మాఫియా రూపాంతరం చెందుతూ అధికార పార్టీపై అధికారులపై బెదిరింపులకు బ్లాక్ మెయిల్ లకు దారి తీసింది. గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక దందా విషయంలో రేణిగుంట రైతులు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లి నేరుగా కలెక్టర్ కు తమ బాధను వ్యక్తం చేస్తూ జరుగుతున్న ఇసుక అక్రమ దందా విషయాన్ని, కలుగుతున్న నష్టాలను జరగబోయే ఆపదలను వివరించారు. అప్పటినుండి రేణిగుంట వాగు నుండి ఇసుక రవాణా అనుమతి అధికారులు ఇవ్వకపోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నుండి తప్పని పరిస్థితుల్లో ఇసుక రవాణా అనుమతి రెవెన్యూ అధికారులు అనుమతిచ్చారు. కాగా తమకు ఇసుక రవాణా రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వగా పోలీసులు అడ్డుకున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన ట్రాక్టర్లను అడ్డుకోలేదని ట్రాక్టర్ యజమానులు ఆరోపించారు. కొందరు మండలంలోని ట్రాక్టర్ యజమానులు ఇసుక అనుమతిచ్చే రెవెన్యూ అధికారుల ను ఫోన్ ద్వారా బెదిరించినట్లు తెలిపారు. ఇసుక అనుమతి గందరగోళం అటు రెవెన్యూ అధికారులకు ఇటు పోలీసులకు జర్నలిస్టులకు తలనొప్పిగా మారింది. అనుమతి ఒకచోట ఇసుక రవాణా మరొకచోట, ఇసుక దందా ఇష్టా రాజ్యాంగ మారిపోయింది. దీంతో అక్రమ ఐక దందా లక్షల రూపాయల్లో కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సాకుతో ఇసుక రవాణా అనుమతులు అడ్డగోలుగా తీసుకుంటూ వాగుల లో ఎక్కడపడితే అక్కడ నిరక్ష్యంగా ఇసుక అనుమతి కొనసాగుతూ భవిష్యత్తు లో ఇసుక లేకుండా, వాగులలో నీటి ప్రవాహం రాకుండా, భూగర్భ జలాలు పెరగకుండా, సమీప వ్యవసాయ బావుల్లో నీరు రాకుండా జరుగుతున్నాయి.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు



ఆలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త

ఆ్తలేరు పట్టణం లో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ చింతకింది మురళి ఆధ్వర్యంలో గురువారం దుర్గామాత గుడి దగ్గర నుండి ర్యాలీతో ప్రారంభమై బస్టాండ్ దగ్గరలోని జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి రైల్వే గేట్ మీదుగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహ ప్రాంగణం లో కొండా లక్ష్మణ్ బాపూజి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించి, చేనేత ఔన్నత్యాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమం లో ,పద్మ సుదర్శన్, చింతకింది రామాంజనేయులు, బోగ సంతోష్, బేతి వెంకటేష్, చింతకింది సిద్దులు, ఎలగందుల యాదగిరి, రేగోటి వెంకటేష్, బిర్రు వెంకటేష్, వెంగళ దాస్ నాగరాజు, నారాయణ పాండు, బేతి రవి, గుజ్జ మనోహర్ పాల్గొన్నారు.

## 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ మంజూరి

తుర్కపల్లి ,ఆగస్టు 7 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో కొత్తగా మంజూరైన 25 కే.వి ట్రాన్స్ఫర్ ను గురువారం బిగించారు. ఈ కార్యక్రమంలో ఏఈ బిక్షపతి, లైన్మెన్ రాజు నాయక్, జూనియర్ లైన్మెన్ నరసింహ నాయక్, కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు పిన్ రెడ్డి భూపాల్ రెడ్డి, గ్రామస్తులు నరసింహారెడ్డి, బొల్లు నరసింహ, ఐలయ్య, రమేష్ ,మహేష్, ఉపేందర్ రెడ్డి, పోచయ్య పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



ఆలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతోముఖ్యమని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అన్నారు. వన మహోత్సవం వేడుకలు పురస్కరించుకొని, గురువారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాటిన మొక్కలను సంరక్షి ంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సిద్దులు, వట్టిపల్లి సిద్ధిరాజు, కమ్మంపల్లి శివ కుమార్, యూత్ అధ్యక్షులు పర్శి నరేశ్, గజరాజు ప్రకాష్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఊత పవన్, రాజేష్, స్వామి, వినయ్, ఉదయ్, మేనేజర్ జగన్, వార్డు అధికారి లావణ్య, బిల్ కలెక్టర్ ఎల్లయ్య, ఆశా వర్కర్ అన్నపూర్ణ, ఆర్ సి సమ్మక్క, పారిశుధ్ధ్య సిబ్బంది లలిత, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త



ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కమిటీ కన్వీనర్ మొరిగాడి వెంకటేష్, కో కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్ లు అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ పూర్ణచందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడం కీలక పాత్ర పోషించారని, కాంగ్రెస్ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రకటించిన హామీలను .250 గజాల ఇంటి స్థలం వెంటనే మంజూరు చెయ్యాలని, ఉద్యమకారులకు హెల్త్ ఇన్సూరెన్స్ ( ఆరోగ్య భీమా ) కార్డులను ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి , రాచకొండ జనార్ధన్ , బడుగు జహంగీర్ , పద్మ సుదర్శన్ , మహేందర్ రెడ్డి , గుజ్జ అశోక్ , ఎలగందుల సురేష్ , పూల నాగయ్య , పిక్క శ్రీనివాస్ , కర్రె అశోక్ , కోటగిరి ఆంజనేయులు , ఎండీ మదర్ , చిమ్మి అబ్బసాయిలు , ఆలేటి భాస్కర్ , మొరిగాడి ఇందిరా , నీలంపల్లి కవిత , చింతకింది సత్యనారాయణ , బ్ర నిలయ్యా , సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు

# చేనేత వస్త్రాలను ఆదరించాలి నేతన్నలకు ఉపాధి కల్పించాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని, తద్వారా నేతన్నలకు ఉపాధి లభిస్తుందని చేనేత సహకార సంఘం సూర్యాపేట అద్యక్షులు కడారి భిక్షం అన్నారు. చేనేత సహకార సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కడారి బిక్షం చేనేత జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జియో ట్యాగింగ్ నెంబర్లు ఇవ్వాలని అన్నారు. చేనేత భరోసా కార్యక్రమం అర్హులైన అందరికి ఇవ్వాలని చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని



తెలిపారు... ఈ కార్యక్రమంలో చేనేతసహకార సంఘం కోశాధికారి బాలెం ఎల్లయ్య, ఎలగాని యాదగిరి, ముషం వెంకట నారాయణ, గండూరి రమేష్, రాపోలు గిరీష్, జుంక నరసయ్య పలువురు చేనేత కళాకారులు పాల్గొన్నారు... ఈసందర్భంగా చేనేత కళాకారులను శాలువాలతో సన్మానించారు.





# దివ్యాంగులైన విద్యార్థులకు చదువులు నేర్పడం అభినందనీయం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

దివ్యాంగులైన విద్యార్థులకు శ్రద్ధతో ఓపిక గా విద్యాబుద్ధులు నేర్పడం అభినందనీయమని సూర్యాపేట మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం సూర్యాపేట లోని కాసరబాద రోడ్ లో గల అపూర్వ బధిరులపాఠశాలలో వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందుగా ఘనంగా రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహిచనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన ఫౌండేషన్ ద్వారా అందజేసిన నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, శాలువాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థులకు శ్రద్దతో విద్యాబుద్దులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి, వంటవారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహకరిస్తామని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. దివ్యాంగ పిల్లలకు చేసే సేవ సాక్షాత్తు భగవంతుడికి చేసే సేవేనని తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ



సాయిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో పట్టుదల, శ్రమించే మనస్తత్వం పెంపోందిస్తూ, దేశ,కాల, మాన పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ దేశానికి, సమాజానికి సేవచేసే స్థాయిలో ఉపాధ్యాయులే తీర్చిదిద్దాలనిని కోరారు. అందుకు కావాల్సిన సహకారాన్ని తమ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొన్ని దేశభక్తి పాటలకు చక్కగా నృత్యం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మదనాచారి, పచ్చిపాలశ్రీనివాస్, శేరి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా జాతీయ చేనేత దినోత్సవం

*తిరుమలగిరి ఆగస్టు 7 ప్రభాతవార్త.*



భారత దేశ స్వాతంత్రం కొరకు పోరాడుతున్న రోజులలో జాతీయ నాయకులు ఇచ్చిన విదేశీ వస్త్ర బహిష్కరణ స్వదేశీ వస్త్ర స్వీకరణ అనే నినాదం ఇచ్చిన రోజు 1905 ఆగస్టు నెల 7 తారీఖు పురస్కరించుకుని సమస్త మానవాళికి వస్త్రాన్ని అందించి ప్రజల పరువును కాపాడి వారికి సంఘం లో గౌరవ ప్రతిష్ఠ లు పెంచిన చేనేత రంగానికి ఒక రోజు ఉండాలని మన పెద్దలు భారత ప్రభుత్వాన్ని ఒప్పించి సగర్వం గా నిర్వహించుకుంటున్న జాతీయ చేనేత దినోత్సవం సందర్భముగా తిరుమలగిరి మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి చేనేత కార్మికులు,మహిళ చేనేత కార్మికులకు పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. గుంట మగ్గాల స్థానం లో స్టాండ్ మగ్గాలు అందచేయాలని కోరారు. మగ్గాలు ఏర్పాటు చేసుకోడానికి వర్క్ షెడ్లు మంజూరు చేయాలని కోరారు ..పలువురు సంఘ నాయకులు చేనేత సమస్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు మద్దూరి శంకరయ్య, దుస్సా రామ్మూర్తి,పొన్నం కృష్ణమూర్తి, వంగరి సోమయ్య, నోముల సత్యనారాయణ, అమృతం రాజు,వంగరి ఉపేందర్, వంగరి సోమకృష్ణ, వీరబత్తిని మల్లయ్య,వెంగళి మధు,చింతకింది యాదగిరి,ఏనగందుల రవి, అక్కల ఉప్పలయ్య, రాపోలు కొండయ్య, వంగరి రమేష్, పెండెం గణేష్, గర్దాస్ శ్రీనివాస్, మూడ నాగరాజు,విడెం శ్రీనివాస్,మద్దూరి కృష్ణమూర్తి, దుస్స సత్యనారాయణ,మద్దూరి శేఖర్, మంచే అంబదాస్, వంగరి కిషన్,వంగరి పెద్ద సోమయ్య,వంగరి వెంకన్న, దుస్స వేణుగోపాల్,మద్దూరి రాములు,వంగరి రాములు,చింతకింది శ్రీనివాస్, వెంగలి పాండయ్య,వీరబత్తిని మురళీ, వంగరీ సిద్దయ్య,వంగరి రమేష్, వంగరి కోటయ్య,మద్దూరి ఉమేశ్, అక్కల లక్ష్మయ్య, బేతు శ్రీహరి మహిళ చేనేత నాయకులు అమృతం ధనలక్ష్మి ్మ, పెండం యాదమ్మ, వెంగలి కళ్యాణి, మద్దూరి జ్యోతి, వంగరి సరిత, మంచి దీపిక,బేతు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

*తుంగతుర్తి. ఆగస్ట్ 7. ప్రభాతవార్త*



కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని, కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ మొదటగా ప్రభుత్వ ఆస్పత్రిలో సందర్శించి రోగులతో వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆస్పత్రిలోని రికార్డులను, ఎక్రే మిషన్, ల్యాబ్ లను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలను నాటారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు బోధన అందించాలన్నారు. వంటగదిని, వాటర్ ప్లాంట్, సరుకుల గదిని అధికారులతో కలియ తిరుగుతూ పరిశీలించారు. విద్యార్థినుల తరగతి గదిలోకి వెళ్లి తెలుగు, హిందీ సబ్జెక్టులపై పదవ తరగతి విద్యార్థులచే చదివించి వారి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ లోకి వెళ్లి విద్యార్థులు కంప్యూటర్ ఏ విధంగా నేర్చుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతుల దరఖాస్తులను పరిశీలించి గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలోకి అధికారులు వెళ్లి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, మండల విద్యాధికారి బోయిని లింగయ్య, డీసీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏడిఏ రమేష్ బాబు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, డాక్టర్లు వీణ, రాజు, ఆరోగ్య సిబ్బంది, ఎస్ఓ కల్పన, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దైవచింతన ను పెంపొందించుకోవాలి

*నాగారం ఆగస్టు 07 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలి అని నాగారం మండలం ఎస్సై మామునూరిఅయిలయ్య అన్నారు. గురువారం నాగారం మండల లోని నరసింహులగూడెంలో గ్రామస్తులంతా ఐకమత్యంగా నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ తల్లి గుడి లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాల లోమహిళలు అమ్మవారి కి భక్తి శ్రద్ధల తో బోనం సమర్పించి మొక్కలను చెల్లించుకోవాలని కోరారు. ప్రజలు సుఖసంతోషా లతో పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండేలా దీవించలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,ఎల్లయ్య ప్రభాకర్ నరసయ్య వెంకన్న, మల్లేష్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మహిళా సోదరీమణుల తదితరులు పాల్గొన్నారు.

# మెనూ తప్పకుండా పాటించాలి

*నూతనకల్.. ఆగస్టు 07 ప్రభాతవార్త...*

అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీవో సునీత అన్నారు గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మెనూ తప్పకుండా పాటించాలని సిబ్బంది చిన్న పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు



# ప్రభుత్వ పథకాల పంపిణీలో సొంత డబ్బా ఎందుకు

*..తిరుమలగిరి ఆగస్టు ఏడు ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి అన్నారు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమంలో గత ప్రభుత్వ సొంత డబ్బా కొట్టడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా అని ప్రశ్నించారు.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం ఎస్సారెస్పీ కాలువలు తవ్వకాలు జరిగాయని, కాలువ ల ద్వారా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గోదావరి జలాలు విడుదల చేశాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టు కట్టారని, కాలువలు తవ్వారని తెలిపారు. కనీసం ఎస్సారెస్పీ కాలువలకు మట్టి కూడా తీయలేదని ఆయన ఆరోపించారు. మీ హయాంలో రుద్రమదేవి చెరువును రిజర్వాయర్ గా మారుస్తామని చెప్పి పట్టించుకోలేదని ఆరోపించారు.



# శ్రావణ శుక్రవారం శోభ.. వరలక్ష్మీ వ్రత మహి!!

## నేడే వరలక్ష్మీ వ్రతం

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త*

శ్రావణమాసం వచ్చిందంటే చాలు... ప్రతి ఇల్లూ పండుగలతో కళకళలాడుతోంది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం రోజు ఎంతో పవిత్రమైన వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడం అనాదికాలంగా కొనసాగుతున్న సంప్రదాయం. శ్రావణ శుక్ల పక్షంలో వచ్చే పౌర్ణమి ముందు శుక్రవారాన్ని తిథి, నక్షత్ర సంబంధం లేకుండా వరలక్ష్మీ వ్రతంగా నిర్వహిస్తారు. ఇది అత్యంత శక్తివంతమైన వ్రతాల్లో ఒకటని అంటారు. సకల ఐశ్వర్యాలు, అఖండ సౌభాగ్యాల వరప్రదాయినిగా వరలక్ష్మీ వ్రతానికి విశేష ప్రాధాన్యత ఉంది. అన్ని మాసాలలో కంటే శ్రావణ మాసం శివకేశవులతో పాటు లక్ష్మీదేవికి ప్రీతికరమైనది. పురాణాల ప్రకారం క్షీరసాగర మథనం సమయంలో మొదటగా అవతరించినదే లక్ష్మీదేవి అని, అందుకే శ్రావణ మాసం విష్ణుమూర్తికి మాత్రమే కాదు, లక్ష్మీదేవికి కూడా అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు. ఈ ఏడాది శ్రావణమాసంలో రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకగా జరుపుకుంటున్నారు. వరలక్ష్మీ వ్రత ప్రాముఖ్య విష్ణువును నారాయణ స్వరూపుడిగా, లక్ష్మిని వరలక్ష్మిగా భక్తి శ్రద్ధలతో పూజిస్తే మహిళలకు సకల సౌభాగ్యాలు లభిస్తాయని చెప్పబడుతుంది. స్కాందపురాణంలో సైతం పరమేశ్వరుడు పార్వతీదేవికి ఈ వ్రత ప్రాముఖ్యతను వివరించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా స్త్రీలు పసుపు, కుంకుమలను తోటి మహిళలకు ఇచ్చి వారి ఆశీస్సులు తీసుకుంటారు. చారుమతి కథను చదువుకొని ధూప దీప నైవేద్యాలతో అమ్మవారిని పూజించి మొక్కులు తీర్చుకుంటారు. పెళ్లైన ప్రతి మహిళ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పెద్దలు చెప్పడం తరచూ వినిపిస్తుంది. చారుమతి కథ – ఆచరణకు ఆదర్శం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాంప్రదాయబద్ధంగా చారుమతి కథ భక్తిగా చెప్పుకొంటారు. వరలక్ష్మి కటాక్షాన్ని పొందిన మహిళ పేరు చారుమతి. చారుమతి – అనగా మంచి బుద్ధి కలిగి, మితభాషి అయిన స్త్రీ అని అర్థం. వ్రతాలు ఆచరించడానికి అందరూ అర్హులేనని, సామూహిక ప్రార్థనల ద్వారా సమాజానికి శుభఫలితాలు చేకూరుతాయని, అష్టలక్ష్ముల అనుగ్రహం లభించుతుందని ఆమె నమ్మినవారు. ధన, ఆరోగ్య, విద్య, ధైర్య, విజయం, శాంతి, కుటుంబ సౌఖ్యం లాంటి అష్టైశ్వర్యాలు కష్టనష్టాలు లేకుండా చేకూరుతాయని విశ్వాసం. గృహిణిగా తాను నిర్వహించిన బాధ్యతలు ఆదర్శప్రాయంగా ఉంటాయి. పురాణాల ప్రకారం...లక్ష్మీ కటాక్షంలో స్త్రీ పాత్రే కీలకం అని పురాణాలు చెబుతున్నాయి. అత్తమామలను ఆదరించే కోడలు ఉన్న ఇంట శ్రీమహాలక్ష్మీ కొలువై ఉంటుందని చెప్పబడింది. భర్తను గౌరవించే భార్య, అతనికి శ్రేయస్సు సూచించగల సతీమణి నిజమైన గృహలక్ష్మిగా పేర్కొనబడింది. భార్యాభర్తలు కీచులాడని ఇంట్లో వరలక్ష్మీ స్థిరంగా ఉంటుందని భాగవతం వెల్లడిస్తోంది. చారుమతి కథ మన జీవితానికి అన్వయించుకుంటే ఇంటి దీపం ఇల్లాలే అవుతుంది. ఇల్లాలు అంటే ఇంటి దీపం, ఆమె గౌరవం, శ్రమ, బాధ్యతను అర్థం చేసుకోవడం , ఆమె శ్రమలో భాగస్వామ్యం కావడం బాధ్యత భర్తలదీ అని చెబుతున్నాయి. ఆమెలోని సద్గుణాలు అలవర్చుకుంటే వ్రత ఫలం పూర్తిగా దక్కుతుంది. చెడు బుద్ధి, దుష్ట సంకల్పం,

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త*

:చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని, స్నేహం, సోదరాభావాన్ని పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అన్నారు. ఇది కులం, మతంతో పనిలేని హృదయ బంధాన్ని తెలిపే పండుగ" అని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యావాలంటీర్ రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

### కొండ లక్ష్మణ్ బాపూజీ' అవార్డు అందుకున్న ధనుంజ!!
### పోచంపల్లి డబుల్ ఇక్కత్ చీరతో విశిష్ట గుర్తింపు

*చిట్యాల రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త :*



నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు చిట్టిప్రోలు ధనుంజయ్యకు రాష్ట్ర ప్రభుత్వం నుండి శ్రీకొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డుశ్రీ లభించింది. ప్రముఖ పోచంపల్లి డబుల్ ఇక్కత్ చీర నెయ్యడంలో ఆయన చూపిన నైపుణ్యానికి గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డుతో పాటు రూ.25 వేల నగదు బహుమతిను ధనుంజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన నాయకులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త*



జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలో క్లాత్, అండ్ రెడిమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నకొండూరు రోడ్డు చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కర్నాటి శ్యాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుంకి గణేష్, మసరం యాదగిరి, చంద్రారెడ్డి, స్వామి, తడక నర్సింహా, జిల్లా భిక్షం, పిల్లలమర్రి అశోక్, గోశిక కరుణాకర్, విడెం కైలాసం, రామకృష్ణ, జగదీష్, గంజి రవి, గోశిక రవి, విష్ణు, రావుల ముత్యాలు, వెంకటనర్సయ్య తదితరులున్నారు.

## మానవ సేవే మాధవ సేవ

*చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త*



మానవ సేవే మాధవ సేవా అని చౌటుప్పల్ లయన్స్ క్లబ్ చైర్మన్ తిరందాసు జగన్నాథం అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన నిరుపేద, వికలాంగులురాలు, చేనేత కార్మికుడైన మెరుగు సత్యనారాయణ- వరమ్మ కుటుంబానికి మేమున్నామంటూ సమకూర్చిన నిత్యవసర వస్తువులతో పాటు నగదును అందజేశారు. వృద్ధ చేనేత కార్మికుడైన మెరుగు సత్యనారాయణ చేనేత వృత్తిపై జీవనం సాగించేవాడని, ఇటీవల అనారోగ్యంకు గురై మంచానికే పరిమితయ్యాడు. దీన్ని గుర్తించిన లయన్స్ ప్రతినిధులు తమవంతు సహాయంగా సరుకులను అందజేశారు. చేనేత కార్మికుడికి సహాయం అందించేందుకు తనతో పాటు ముందుకు వచ్చిన క్లబ్ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ కార్యదర్శి ఎండి.అతహార్‌పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మొగుదాల రమేష్‌గౌడ్, కటకం ప్రశాంత్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, వనం రాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వేముల నరసింహా, సంపూర్ణచారి తదితరులున్నారు.



## మున్సిపాలిటీని హరితవనంగా మార్చుదాం

*చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీని హరితవనంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు గురువారం మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని స్థానిక 9వ వార్డు, 20వ వార్డుల్లో విరివిగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులకు కేటాయించిన 300 మొక్కలను నాటారు. అనంతరం గోల్డెన్ పారెస్టులో ఏర్పాటు చేసిన బయో మైనింగ్ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్, మొగుదాల రమేష్, గోశిక రవి, నర్సింహా, మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఆర్ఓ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది రఘుపతి, పవన్‌కుమార్, లింగయ్య, హనుమాన్ ప్రసాద్, మహేష్, రేణుకుమార్, క్రిష్ణవేణి స్కూల్ నిర్వాహకులు గుత్తా గోపాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, డా॥రాజుచారి, ఆర్‌పిలు, అంగన్‌వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు. అదే విధంగా ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, సుర్వి నర్సింహా, విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## రక్షా కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త*

గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తెలంగాణ తాటి టాపర్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో లింగోటంలోని గీత కార్మికులకు సమకూర్చిన కిట్లను ఎక్సైజ్ ఐసి బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారు గురువారం పంపిణీ చేశారు. ఈత చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు శివకృష్ణ, శంకర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహా, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్‌రెడ్డి, గుండు మల్లయ్యగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, ఎర్ర జంగయ్యగౌడ్, బొడిగె ఆనంద్‌గౌడ్, చేవెళ్ల శివకృష్ణ, కుర్నాల వెంకటేశం, విక్రమ్, గంగాధర్, నరసింహ, దేవేందర్, రమేష్, పాలమాకుల నరసింహా, మాదగోని శేఖర్, జాల మల్లేశం తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య.

*చింతపల్లి ఆగస్టు 7ప్రభాత వార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందిస్తున్నట్లు తెలంగాణ విద్యా



కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం మాల్ వెంకటేశ్వర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం ఎలా ఉంది అని వాకబు చేశారు. పాఠశాలలో ఏమైనా సమస్యలున్నాయా, వసతులపై ఆరా తీశారు. పాఠశాలలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టాయిలెట్లు, సైన్స్ ల్యాబ్, తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం అమలు, వంటశాలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి పనితీరును మెచ్చుకొని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మంచి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మున్ముందుకు దూసుకు వెళుతున్నందుకు ఉపాధ్యాయుల కృషి చాలా గొప్పదని ఈ విధంగానే ప్రతి ఒక్క ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృషిచేసి తెలంగాణ విద్యా రంగాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలని పేర్కొన్నారు.వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విటి నగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, అన్వర్, కిరణ్, మోతీలాల్, సౌజన్య,సుధీర్ కుమార్, తదితరులు వున్నారు..

## ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:*



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కాంగ్రెస్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. అక్బర్, నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, బెండ ప్రవీణ్, కడెం రాజేష్ బాబు, రక్తిని కృష్ణ దేశం ముత్యాలు, బండమీది జంగయ్య గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, కురుమిళ్ళ కృష్ణారెడ్డి, దూడల మధు గౌడ్, అఫ్రోజ్ అలీ, అరిగే శ్రీధర్ ముదిరాజ్, దేశం విజయ్ గౌడ్, బింగి శ్రీనివాస్, కావాడపు శివారెడ్డి, ఎండి మస్తాన్, పంజాల ఆంజనేయులు గౌడ్, ఆముదాలపాడు గౌడ్, రాములు నాయక్, రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, గొరు కంటి శివ, పంజాల శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రవి గౌడ్, కొండల్ రెడ్డి, నరేష్, మహేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత జాతీయ దినోత్సవ వేడుకలు

*రామన్నపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త*

చేనేత జాతీయ దినోత్సవాన్ని గురువారం పట్టణ పద్మశాలి సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కాలనీలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు చేనేత నాయకులు నూలు దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి త్రిఫ్ట్ ఫండ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ అప్పం లక్షీ     ్మనర్సు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్లా వెంకటేష్, నాయకులు సంగి శెట్టి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, మహేశ్వరం అశోక్ ,కొంగరి నరసింహ పంతులు, మహేశ్వరం అశోక్,భోగ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 7 ప్రభాతవార్త:*



మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ ప్రేమానురాగాలను పంచడమే రక్షా బంధన్ ఉద్దేశమని ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామంలోని అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న అన్నారు. గ్రామ యూత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పురస్కరించుకుని గురువారం పాఠశాల, అంగన్వాడి విద్యార్థిని, విద్యార్థులు రాఖీ కట్టుకొని ప్రేమను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న మాట్లాడుతూ...విద్యార్థులు నైతిక విలువలతో పాటు విద్యలో రాణించి బావి భారత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనురాగం, ఆప్యాయత, అనుబంధాలను పంచేదే రాఖీ పండుగ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని, ఉపాధ్యాయులు చిన్నం స్వామి, రవికుమార్, వరప్రసాద్, శ్రీనివాస చారి, వెంకటేష్, వీణ, అంగన్వాడీ టీచర్లు లక్షీ     ్మకళ, విజయ, గ్రామ యువకులు గాడిపల్లి ఉదయ్ కుమార్, సోమేష్, నాగుల నరేష్, సొప్పరి సాయి, పబ్బతి భాను, పబ్బతి బాలు, చామకూరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



*నాగారం ఆగస్టు 7 ప్రభాత వార్త*

గ్రామ దేవత ముత్యాల కు బోనాలు సమర్పించే పండుగను బుధవారం మండల కేంద్రము తో పాటు మండల పరిధిలోని నాగారం బంగ్లా వర్ధమానుకోట మాచిరెడ్డిపల్లె ఈటూర్ పసునూర్ డి.కొత్తపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం వండి పూజించుకొని అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలశ స్థాపనతో ప్రారంభమైన సంతోషిమాత జన్మదిన వేడుకలు

*సూర్యాపేట టౌన్, ఆగస్టే 07, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో త్రయాహ్నికంగా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం కలశ స్థాపనతో పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పూజా మండపంపై గణపతి పూజ పుణ్యాహావాచనం, మంటపరాధన, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ నిర్వహించారు. ప్రత్యేకంగా జన్మదిన వేడుకల సందర్భంగా రుద్రహోమం, లలిత హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువంటి శివరామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నేడు ప్రత్యేకంగా వరలక్షి     ్మ వ్రతం తో పాటు ఉద్యాపన ఒడిబియ్యం, గోపూజ, పవళింపు సేవ, లలిత రుద్ర హోమం కార్యక్రమం లు నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, అశోక లక్షి     ్మ, దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న మహిళ అరెస్టు

*..మోతె ఆగస్టు 7 ప్రభాత వార్త.*

.మండలంలోని రాంపురం తండ లో తన ఇంట్లో నాటు సారా తయారు చేసి, విక్రయిస్తున్న మహిళ ను గురువారం ఎస్సై అజయ్ కుమార్, తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు .ఈ తనిఖీల్లో భాగంగా నాటు సారా తయారు చేస్తున్న మహిళ అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుండి 3 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు మహిళ పై కేసు నమోదు చేసామని తెలిపారు. నాటు సార తయారుచేసిన,అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటి సంరక్షించాలి

*వలిగొండ ఆగస్టు 7 ప్రభాత వార్త:*

ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షి     ంచాలని సౌరక్షి     ంచాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమాచ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదే విధంగా మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్షీ     ్మకాంత్ కుమార్, అధ్యాపకులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏపీవో పరశురాం, ఏపీఎం అంజయ్య గ్రామపంచాయతీలో సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి మున్సిపాలిటీలో దోమల బెడద

*తిరుమలగిరి ఆగస్టు 7 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని గ్రామాలలో ఈ మధ్యకాలంలో అడపాదప వర్షాలకు చిన్నచిన్న గుంటలలో నీళ్లు నిలిచి దోమల బెడదతో మున్సిపాలిటీ వాసులు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సంవత్సరము వానాకాలం ప్రారంభమై ఇన్ని రోజులు కావస్తున్న మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏ ఒక్కరోజు కూడా మోరీలు సాపు చేయక చేయక అదేగాక తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఈ మధ్యకాలంలో రోడ్డు వెడల్పు అయితున్న గ్రామంలో నూతనంగా రోడ్డు వాళ్లు ఏర్పాటు చేసిన మోరీలు దాని వలన ఆ మోరీలు సక్రమంగా లేకపోగా ఆ మూరీలలో నీళ్లు నిలిచి దోమలు గృహాలుగా ఏర్పాటు చేసుకున్నాయి సాయంత్రం కాగానే మున్సిపాలిటీలోని ఉన్న ఇండ్లలో దోమలు చేరి ప్రజలను నిద్ర అవస్థలు లేకుండా చేస్తున్నాయి మున్సిపాలిటీ సిబ్బంది ఏ మాత్రం వీటిపై పట్టించుకోక వానకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచిపోయినప్పటికీ దోమల మందు కొట్టకపోగా మోరీలలో నీరు నిలువ లేకుండా చేస్తలేరు మోరీలలో నీరు నిలువ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి మున్సిపాలిటీ అధికారులు దోమల మందు కొట్టి మున్సిపాలిటీ ప్రజలకు దోమల నుండి రక్షణ కల్పించాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన రాజేష్ ముదిరెడ్డి

*పెన్ పహాడ్, ఆగస్టు 7 ( ప్రభాత వార్త)*



ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన సంఘటన మండల పరిధిలోని మాచారం గ్రామ పంచాయతీ గుడిబండ తండా లో చోటు చేసుకుంది. తండాకి చెందిన మాజీ ఉపసర్పంచ్ భూక్యా చిన్న బధ్రు ఇటీవళ అనారోగ్యం తో మరణించారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు హైదరాబాద్ లో ఉన్న రాజేష్ ముదిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి తక్షణ సహాయం గా 5000 రూపాయలు యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూక్యా చిన్న బధ్రు ఎంతో మంచి వ్యక్తి అని, గుడిబండ తండా గ్రామ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాడని గుర్తు చేసుకున్నారు. చిన్న బద్రు కుటుంబ పరిస్థితి గురించి వాకబు చేసి, వారి కుటుంబ సభ్యులకు నైతిక ధైర్యాన్ని ఇవ్వవలసినదిగా యువసేన సభ్యులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా, నవీన్ నాయక్,భూక్యా వీర్యా నాయక్, భూక్యా బాలాజీ నాయక్, భూక్యా బోడియా నాయక్, యుగేందర్ నాయక్, తరుణ్ నాయక్, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్విజ్ తో విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందించవచ్చు

*తుంగతుర్తి . ఆగస్టు 7.*

క్విజ్ తో విజ్ఞానం పెరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి, వెంకట్రామనసమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి మాట్లాడుతూఈ పోటీలో సాధారణ విజ్ఞానం,పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడగడం జరిగిందని అన్నారు. క్విజ్ పోటీలో గెలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ స్థానాలలో నిలిచిన వారికి మెమెంటో ప్రైజ్ లుఅందజేయడం జరిగిందని అన్నారు. ఈపోటీలలో పాల్గొనడం ద్వారా, విద్యార్థులు తమ సమస్యా పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంతో పాటు, పోటీతత్వ స్ఫూర్తిని కూడా అలవర్చుకుంటారని అన్నారు.బహుమతులు గెలుచుకోవడం ద్వారా, విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని, ఇది వారి విద్యా మరియు వ్యక్తిగత ఎదుగుదలకు దోహదం చేస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం మల్లెపాక రవీందర్,గట్టు మాధవి,బండారు భవాని,జీడిఅనిల్ కుమార్, మాలోత్ కృష్ణ,గుండ్ల ఆంజనేయులు,శిలోజు రమాదేవి, అబ్బగాని మంజులలు పాల్గొన్నారు.



# కలెక్టర్ రాకతో మూసివేసిన ఎరువుల షాపులు

*తుంగతుర్తి. ఆగస్టు 7. ప్రభాతవార్తజిల్లా కలెక్టర్*

మండలానికి రాకతో విషయం తెలుసుకున్న పలు ఎరువుల విత్తనాల షాపుల యజమానులు మూసివేయడం పై మండలంలో చర్చ నియాంశంగా మారింది. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ సుడిగాలి పర్యటన చేశారు. దీంతో విషయం తెలుసుకున్న మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపుల యజమానులు తమ ఎరువుల విత్తనాల షాపులను మూసివేశారు. దీంతో తెరిచి ఉన్న ఒక ఎరువుల విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను తనిఖీ చేశారు గతంలో కూడా విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీకి వచ్చినప్పుడు పలు షాపులు కూడా మూసివేశారు దీంతో తమ దుకాణాలలో ఎలాంటి తప్పు లేకుంటే కలెక్టర్ వచ్చినప్పుడు షాపులు ఎందుకు మూసివేస్తున్నారని ఇందులో ఏదో మతలబు ఉందని వారి భయంతోనే షాపులు మూసివేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈమేరకు మండల కేంద్రంలోని సాయి కృష్ణ పెస్ట్ సైడ్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను పరిశీలించారు కాగా



తుంగతుర్తి మండల కేంద్రంలో బస్తా యూరియా 300 నుండి 350 వరకు అమ్ముతున్నట్లు అధికారులకు తెలిసిన దుకాణదారులు చెప్పింది కరెక్ట్ అనడం గమనార్వం ఇకనైనా అధికారులు ఎమ్మార్పీ ధరలకు ఎరువులు విక్రయించేలా చూడాల్సి ఉంది కలెక్టర్ తనిఖీల్లో కూడా ఎమ్మార్పీ ధరకే అమ్ముతున్నట్టు దుకాణదారులు చెబుతున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ వెంట వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు పాల్గొన్నారు

# ఆహార భద్రత చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

*సూర్యాపేట,ఆగస్టు07ప్రభాతవార్త*



:జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలో ఫుడ్ కమిషన్ పర్యటన సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ పి. రాంబాబు తో కలిసి సమీక్షి ంచారు. జిల్లాలో ఆరోగ్యం, స్కూల్స్, హాస్టల్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఇక్కడ ఆహార భద్రత చట్టాన్ని బాగా అమలు చేస్తున్నారని, ఇలాగే ఇతర జిల్లాల్లో అమలు చేస్తే తెలంగాణ ఆహార భద్రత చట్టం పూర్తిగా అమలు చేసిన వారం అవుతామని, పేదరికం పోవాలంటే చదువు ముఖ్యమని అన్నారు. రేషన్ షాపులలో డీలర్లు వేయింగ్ విషయంలో ఇబ్బందులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంగన్వాడి కేంద్రాలలో ఎగ్స్, పాలు, బాలామృతం అట వస్తువులు, సక్రమంగా సరఫరా చేయాలని అన్నారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో పూర్తి స్థాయిలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేస్తున్నామని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతున్నదని, అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు, పాలు, బాలామృతం సక్రమ సరఫరా అమలు చేస్తామని, స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్స్ లో హిమోగ్లోబిన్ పర్సంటేజ్, తదితర పరీక్షలు చేయించడం జరుగుతున్నదని తెలిపారు. తదుపరి ఫుడ్ కమిషన్ చైర్మన్ ను, కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సమీక్షా సమావేశానికి ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి, డి ఆర్ డి ఏ పి డి వి. వి. అప్పారావు, సంక్షేమ శాఖల అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, హాస్టల్ సంక్షేమ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# చేనేత కార్మికులు ఆధునిక నైపుణ్యం వైపు అడుగులు వేయాలి

*భువనగిరి ,ఆగస్టు 7 ప్రభాతవార్త:*



మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత డిజైన్లు రూపొందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు అన్నారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు చేనేత కార్మికుల భారీ ర్యాలీని, జిల్లా కలెక్టరు హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థలు అదనపు భాస్కరరావు, ఏడి హ్యాండ్లూమ్ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి .చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , చేనేత కార్మికులు ఇంద్రియాలను కూడగట్టుకొని వస్త్రాలను తయారు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇక్కత్ వస్త్రాలకు కళకు ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిందన్నా రు. ఫ్యాషన్ కు తగ్గట్టుగా వస్త్రాలు తయారు చేస్తే మార్కెటింగ్ బాగా పెరుగుతుందన్నారు. ప్రపంచ సుందరీమణులు పోచంపల్లి సందర్శించినప్పుడు, వారు మన వస్త్రాన్ని ధరించడం వల్ల మార్కెట్ పెరిగిందని తెలిపారు. నేతన్న భీమాకు చనిపోయిన నెలరోజుల్లోనే 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మీ యొక్క పిల్లలు హ్యాండ్లూమ్స్ టెక్నాలజీలో చదివించాలనే ఉద్దేశం ఉంటే ఆ రంగంలోని చదివించాలన్నారు. నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కస్తుందని అన్నారు.మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1905 లో స్వదేశీ ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. 2015 ఆగస్టు 7 నుండి జాతీయ చేనేత దినోత్సవంజరుపుకుంటున్నామన్నారు. చేనేత వస్త్రాలకు భువనగిరి జిల్లా ప్రసిద్ధిగాంచిదని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు పెట్టింది పేరు అన్నారు. జిల్లా నుండి 50 శాతం రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నేషనల్ అవార్డు వచ్చిన వారిని సన్మానం చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత



భీమా కింద 6 కోట్ల 75 లక్షలు లబ్ధిదారులకు మంజూరి చేయడం జరిగింద న్నారు.మరమగ్గాల నేతన్న పొదుపు పథకం కింద 2, 76,86,400, బెనఫిషరీ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. హ్యాండ్లూమ్ నేతన్న పొదుపు పథకం కింద 2.కోట్ల 17 లక్షల బెనఫిషరీ ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానంచేసి మెమొంటో ల ను అందజేశారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెమొంటో అందజేశారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

## కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి

*నల్గొండ టౌన్ ఆగస్టు 07, ప్రభాతవార్త:*



మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమానికి యూనియన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు కార్మికులపై ఉక్కు పాదం మోపారని కార్మికులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడంతో పాటు కొందరినీ హౌస్ అరెస్ట్ చేశారు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేశారని ఇది సరైనది కాదని, మీకు ఒక నెల జీతం ఇవ్వకుంటే పని చేస్తారా జీతం అడిగితే అరెస్టు చేసుకుంటూ పోతారా మాగోడు అధికారులకు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వరా అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పోలీసులను ప్రశ్నించారు.గురువారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ సుభాష్ విగ్రహం వద్ద కార్మికులతో కలిసి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు సుమారుగా ఐదు నెలల నుంచి వేతనాలు, బిల్లులు మరియుపది నెలల గుడ్ల బిల్లులు రాక కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని ఈ సందర్భంలో తమ సమస్యలను విద్యాశాఖ కమిషనర్ కు విన్నవించుకోవడానికి బయలుదేరితే పోలీసులు ఎక్కడిక క్కడ కార్మికులను నిర్బంధించి భయాందోళనకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలు తమ సమస్యలను నిరసన రూపంలో వ్యక్తపరిచే హక్కు ఉందని తెలియపరుస్తూనే పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయించడం కార్మికుల హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలీసుల అత్యుత్సాహంతో నిన్న జరిగిన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాకు చెందిన దాసరి రాజేశ్వరికి కిందపడి చేతికి గాయమైందని చేయి మొత్తం వాయ డంతో పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారని అన్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని రెండు మూడు వేల వేతనంతో ఎవరైనా బతుకుతారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? ఏనాడైనా ప్రభుత్వం తమను గుర్తించి ఆదుకుంటుందనే ఆశతో కార్మికులు అనేక సమస్యలను ఓర్చుకొని పిల్లలకు వంట చేసి పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి కార్మికుల పెండింగ్ వేతనాలు బిల్లులు యూకుబేర్ నుంచి మినహాయించి గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. వంటకు సరిపడా గ్యాస్ను ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పైసమస్యలన్నీ పరిష్కారం చేయని యెడల సమ్మెలోకి పోవడానికి కూడా వెనకాడపోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ జిల్లా కార్య దర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ.. పథకం ప్రారంభమై సుమారు 25 సంవత్సరాల నుంచి కార్మికులు అనేక కష్టనష్టాలను భరిస్తూ పనిచేస్తున్నారని తమను ప్రభుత్వం ఏ రోజైనా గుర్తిస్తుందని ఒకే ఒక చిన్న ఆశతో పని చేస్తున్నారని అలాంటి కార్మికులను పోలీసులతో బెదిరించటం సరైనది కాదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, ఏకుల మహేశ్వరి, దేబోరా, వెంకటమ్మ, శంకరమ్మ, సైదమ్మ, నిర్మల, అలివేలు, ముత్యాలి, సుశీల, పుష్పలత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నాక్ ఏ గ్రేడ్ లక్ష్య సాధనగా ప్రణాళికలు సిద్ధపరచాలి

## ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్.

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7*

మూడో విడత న్యాక్ గ్రేడింగ్ లో బిప్ల ర్యాంక్ సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధపరచాలని అధ్యాపకులకు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. నాక్ కు అందించే సెల్ఫ్ స్టడీ రిపోర్ట్స్ లోని అంశాలపై అధ్యాపకులు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండి తద్వారా తమ విభాగాల ప్రత్యేకతల అనుసారం ముందుకు సాగాలన్నారు. ప్రతి విభాగం విధిగా వర్క్ షాపులు, సెమినార్ల నిర్వహణతో పాటు పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించాలని, అధ్యాపకులు



సైతం పరిశోధనల్లో నిమగ్నం అవ్వాలని సూచించారు. పిహెచ్డి పరిశోధక విద్యార్థులు తమ పరిశోధన కాలంలో కనీసం రెండు పరిశోధన పత్రాలను సమర్పించాలని ఆ దిశగా అధ్యాపకులు ప్రోత్సహించాలని సూచించారు. గతంలో రూపొందించిన కోర్సు ఉద్దేశాలు, ప్రోగ్రాం ఉద్దేశాల దృక్కోణంలో పరీక్షల ప్రశ్నపత్రాలను రూపొందించడం ద్వారా మూల్యాంకణములో ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఉత్తమ విద్యార్థులు మరియు ఉత్తమ అధ్యాపకులను శాఖల వారీగా ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. అధ్యాపకుల సమయపాలనతో పాటు స్థానికంగా ఉంటూ విద్యార్థులకు సహాయకారిగా సమాలోచనలు జరుపుతూ వివిధ అంశాలపై చర్చలకు సిద్ధపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, డా కె అరుణప్రియ, సిహెచ్ సుధారాణి, డా శ్రీదేవి, ఆచార్య రేఖ, ఆచార్య అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, డా హరీష్ కుమార్, డా వై ప్రశాంతి డా మిర్యాల రమేష్, డా వెంకటరమణారెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన గౌస్ ఉద్దీన్...



*కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త*

సింగరేణి మండలం బి ఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ గురువారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావును హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గౌసుద్దీన్ ను కేటీఆర్ అభినందించారు పార్టీ కోసం వైరా నియోజకవర్గంలో పాటు సింగరేణి మండలం లో పార్టీ బలోపేతం కోసం ఆర్నిశలు కష్టపడుతున్నారని పార్టీ కోసం పనిచేసిన వారిని టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని ఏ సమస్య వచ్చినా పార్టీ ఎన్నంటే ఉంటుందని కేటీఆర్ గౌసిద్దీన్ ను హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గౌసుద్దీన్ వైరా నియోజకవర్గ సమస్యలపై వివరించారు అదేవిధంగా తన కుమార్తె అయిన షేక్ మదీనా కౌసర్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ మైసమ్మగూడలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్నారు కాలేజీలో మెస్ ఫీజు ను కేటీఆర్ చెల్లిస్తానని హామీ ఇచ్చి లాప్టాప్ ను అందజేశారు.

## కామేపల్లిలో భారీ వర్షం

### ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గ వాగు

*కామేపల్లి,ఆగస్టు 7 ప్రభాత వార్త :*

కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు పొంగి పొర్లుతుంది.బుధవారం రాత్రి నుండి గురువారం వరకు ఉరుములు,మెరుపులతో భారీ వర్షం కురిసింది.దీంతో వరద నీరు భారీగా వచ్చి చేరడంతో బుగ్గవాగు ఉధృతంగా ప్రవహి స్తుంది.దీంతో ఖమ్మం జిల్లా కొత్తలింగాల మహబూబాబా ద్ జిల్లా దోర్నకల్ ప్రధాన రహదారిపై వాగు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటం తో రెండు జిల్లాలకు రాకపోక లు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో మళ్లింపు మార్గంలో ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు.ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గ వాగును తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై బి.సాయికుమార్,పోలీస్, రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది సందర్శించారు.వాగు ఉధృతిని పరిశీలించారు. ముందు జాగ్రత్త చర్యగా ఆ రహదారిపై ట్రాక్టర్లు అడ్డుపెట్టి ప్రయాణాలను నిలిపివేశారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుం డటంతో ప్రయాణికులు,ప్రజ లు రాకపోకలు సాగించవద్దని మళ్లింపు మార్గంలో ప్రయాణా లను చేయాలని సూచించారు. సిబ్బంది అక్కడే మకాం వేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ ప్రమాదా లు చోటు చేసుకోకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నారు. కాగా మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు, చెరువులు,కుంటలునీటితో నిండి జలకలను సంతరించుకున్నాయి.దీంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు.జోరుగా వరి నాట్ల ప్రక్రియ కొనసాగు తుంది.క్షేత్రస్థాయి సందర్శనల ద్వారా మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి నాట్ల ప్రక్రియలో అనుసరించాల్సిన పద్ధతులపై రైతులు, వ్యవసాయ కూలీలకు పలు సలహాలు,సూచనలు, మెలకువలను వివరిస్తున్నారు.

## 20 అంశాలలో అంతర కళాశాలల ఆటల పోటీల నిర్వహణ

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7*

202526 విద్యా సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు 20 అంశాలలో ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా హరీష్ కుమార్ తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్ లు విశ్వవిద్యాలయాలు తమ విద్యార్థుల జాబితాను సిద్ధపరచి స్పోర్ట్స్ బోర్డ్ కు ఆగస్టు 15లోగా అందజేయాలని కోరారు. విద్యార్థుల జాబితాను అధికారికంగా యు ఎస్ బి ఎం జి యు ఐ సి టి 2025 ఆట్ జిమెయిల్ డాట్ కాం ల్లి2025!!).!!) మెయిల్ ద్వారా పంపవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

## భగ్గు మన్న భానుడు

*దమ్మపేట రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త*

:దేశంలో నైరుతి పవనాలు ముందుగానే ప్రవేశించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో వర్షాలు ఊరించి ఉసురుమనిపించాయి. ఎండాకాలంలో ఎండలు మండుతాయనేది సహజం. కానీ మే నెలలో పడిన వర్షాలకు జనం వేడి ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందారు. వర్షాకాలంలో మాత్రం అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్నారు.వర్షాకాలం ప్రారంభమైన చినుకు జాడ లేక ఎండలు విపరీతంగా మండుతున్నాయి. గత వారం రోజులుగా భానుడి భగభగలతో ఉష్ణోగ్రతలు అధికమవడంతో జనాలు అల్లాడుతున్నారు. ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎండాకాలంలో ఉపయోగించినట్లుగా పగటి వేళల్లో ఏసీలు ఉపయోగిస్తున్నారు. రాత్రి వేళల్లో ఉక్కుపోతకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన అక్కడక్కడ చినుకులు పడి ముఖం చాటేశాయి. మధ్య కాలంలో పడిన కొద్దిపాటి వర్షాలకు వరి నాట్లు పడుతున్నాయి. వర్షాల కోసం వరి నాట్లు వేసిన రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. చాలా రోజుల తర్వాత గురువారం మధ్యాహ్నం మాత్రం కొద్దిసేపు మబ్బులేసి ఊరించి ఉపశమనం కలిగించింది.చినుకులు పడి వాతావరణం చల్లబడుతుందేమోనని జనం ఎదురుచూస్తున్నారు.

## పసి పిల్లలకు తల్లిపాలే శ్రేష్టం

*కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త*

పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే తల్లిపాలే శ్రేష్టకరమని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం భాగ్యనగర్ తండా సెక్టార్లోభాగ్యనగర్4 అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన క ముర్రుపాలు యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతబిడ్డకు మొదటి రోగ నిరోధక టీకా అంటే ముర్రుపాలు పట్టించడమే బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టిన బిడ్డకు రోగనిరోశక్తి చాలా అధికంగా ఉంటుంది దానివల్ల బిడ్డకు ఎటువంటి అనారోగ్యాలు ఉండమన్నారుబిడ్డకు బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన తల్లికి రొమ్ము క్యాన్సరు వంటి జబ్బులు రాకుండా ఉంటాయనిఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం మొదలుపెట్టి అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలి అని సూచించారు. అనంతరం సిబ్బందిముర్రు పాలు !!మొదటి వ్యాధి నిరోధక టీకాఅమ్మ పాలు !! అమృతం లాంటిదిడబ్బా పాలకన్న !! తల్లి పాలు మిన్నతల్లిపాలు అమృతం పోతపాలు అనారోగ్యానినాదాలతో ర్యాలీ నిర్వహించినైనదిఈ కార్యక్రమానికి ఏఎన్ఎం నీలాబాయి అంగన్వాడీ కార్యకర్తలు జి సరితా జే పద్మ ఎల్ సుజాత గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కోటాలో ఇంజనీరింగ్ సీటు సాధించిన క్రీడాకారుడికి అభినంద న



*నల్గొండ టౌన్ ఆగస్టు 07, ప్రభాత వార్త:*

నల్లగొండ జిల్లా కేంద్రం గొల్లగూడ కు చెందిన జాతీయ హాకీ క్రీడాకారుడు కుంచం హేమాద్రి తెలుగు రాష్ట్రాల్లో పేరుగాంచిన తీజు రాజు ఇంజనీరింగ్ కాలేజ్, సంగారెడ్డి లో కంప్యూటర్ సైన్స్ సీటు స్పోర్ట్స్ కోటాలో సాధించిన కుంచం హేమాద్రిని అభినందించిన జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడాకారులు ఆటలతో పాటు చదువును కూడా సమ ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా జీవితంలో మంచి సెటిల్మెంట్ కావచ్చని తెలిపారు. క్రీడాకారులు క్రీడలను ప్రొఫెషనల్ గా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం, హాకీ కోచ్ యావర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజియూ వివిధ విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ నియామకం



*. నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వివిధ విభాగాలలో సిలబస్ కూర్పు, పాఠ్యాంశాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ విధానం, వివిధ విద్యాంశాల ప్రణాళిక రూపకల్పన లో ప్రధాన పాత్ర పోషించనున్న బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ లను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ బి ఓ ఎస్ గా మారం వెంకటరమణారెడ్డి, సోషల్ వర్క్ డా శ్రీధర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, హిస్టరీ అండ్ టూరిజం విభాగానికి ఆచార్య కె విజయబాబు కాకతీయ విశ్వవిద్యాలయం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కు ఆచార్య ఏ వి ఎన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు రెండు సంవత్సరాల పాటు ఆయా శాఖలకు సేవలందించనున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ అధునాతన సాంకేతికత మరియు సామాజిక పోకడల స్పృహతో ప్రణాళికలు రచించి అమలు ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు.

## ఘనంగా అమ్మవారి బోనాల పండుగ



*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 7*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ముఖ్యమైన సాంప్రదాయక బోనాల పండుగను మండలంలోని షాపల్లి గ్రామంలో గురువారం ఘనంగా జరుపుకున్నా రు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగే బోనాల ఉత్సవాలు మండలమంతటా వివిధ గ్రామాలలో ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గురువారం నాడు పలు గ్రామాలలో బోనాల ఉత్సవాలు జరిగాయి షాపల్లి గ్రామంలో ఊరు మొత్తం ఒకేరోజు బోనాలు నిర్వహించడం విశేషం. మహిళలు బోనాలను అందంగా తీర్చిదిద్ది అమ్మవారికి సమర్పించడానికి ఒకేసారి కదిలి వచ్చిన దృశ్యం కన్నుల పండుగగా కనబడింది. గ్రామ మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్ గ్రామ పెద్దలు స్థానికులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు.